


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 162, పేజీలు - 08

శుక్రవారం, నవంబర్ 21, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




# పల్లవి డీబీఆర్ ప్లాట్స్ కొంటే కొంప కొల్లేరేనా..?

## అక్రమాల 'స్మశానం'పై అభాగ్యుల ఆశల సౌధం




- 'పల్లవి డిబిఆర్ గార్డెనియా' - అది ప్లాట్ కాదు, అగ్నిగుండం
- పల్లవి డీబీఆర్ లేఅవుట్‌లో ప్లాట్ కొనుగోలుకు ముందడుగేస్తే... ఇక అంతే
- పల్లవి డీబీఆర్ ప్లాట్ కొనే ముందు అది ప్రభుత్వ భూమి అవునో కాదో తెలుసుకోండి
- పల్లవి ప్లాట్స్ వెనుక భయంకరమైన నిజాలు
- పల్లవి డీబీఆర్ పెట్టుబడిపై పెను ప్రమాదం
- పల్లవి డీబీఆర్ ప్లాట్లు కొన్నారా.? ఇక కన్నీరే మిగులుతుందా.?
- జీహెచ్ఎంసీ 'లంచాల' సంతకంతో ప్రజలకు ఉరితాడు

"ఇది కేవలం ఒక వార్తా కథనం కాదు, ఇది గ్రేటర్ హ్యాజ్ మనీ కలెక్షన్ (జిహెచ్ఎంసి)గా రూపాంతరం చెందిన వ్యవస్థలోని అక్రమాలు, అధికారుల బరితెగింపు, వ్యవస్థాగత కుళ్లుకు నిలువెత్తు నిదర్శనం! ?వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని (సర్వే నెం. 36/5, బండ్లగూడ) దొంగ పత్రాలతో కబ్జా చేసి నిర్మిస్తున్న 'పల్లవి డిబిఆర్ గార్డెనియా' అక్రమ నిర్మాణం చుట్టూ అల్లిన చీకటి వల ఇది. దీనిపై కోర్టు కేసులు, ఎఫ్ఐఆర్‌లు ఉన్నా, ఏకంగా సిటీ ప్లానర్ రంజిత్ కుమార్ నేతృత్వంలో టౌన్ ప్లానింగ్ అధికారులు కోట్లాది రూపాయల లంచాలకు కక్కుర్తిపడి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓసి) ఇచ్చేశారని సామాజిక కార్యకర్త బాబా గౌడ్ ఆరోపించారు. ఇది ప్రజల ఆశలతో, చట్టంతో ఆడుకుంటున్న బరితెగింపు పరాకాష్ఠ అని బాబా గౌడ్ పేర్కొన్నారు.




డీ. భాస్కర్ రెడ్డి

– భూమి కొలతలు తప్పుగా ఉంటే అనుమతి నిలిపివేసే మీరు, పక్కా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మిస్తున్న భవనానికి అనుమతులు ఎలా ఇచ్చారు ?

– ఒక వ్యవస్థకు తలమానికంగా ఉండాల్సిన మీ వంటి అధికారులే, కబ్జాదారులకు 'లీగల్ కవర్' ఇస్తే, ప్రజలు తమ ఆస్తుల రక్షణ కోసం ఎవరి వద్దకు వెళ్ళాలి.?

– మీరు ఇచ్చే ఓసి, ఆ తర్వాత కోర్టు ఇచ్చే 'అక్రమ నిర్మాణ' తీర్పు ముందు నిలబడుతుందా.?

మీరు ప్రజల ఆస్తులను కాపాడాల్సిన ప్లానింగ్ అధికారేనా.? లేక ముక్కుమ్మడి భూమి పంపిణీ దొరలా.? ఈ ప్రశ్నకు మీ జవాబు 'లంచం' మాత్రమేనా.?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కంచె చేను మేయడమే కాదు, కంచె కూర్చుని కాయ కాస్తుంటే ప్రజల కష్టార్జితానికి, భద్రతకు బాధ్యత ఎవరిది.? బోగస్ కుంభకోణంలో మాజీ కలెక్టర్ స్థాయి అధికారుల ప్రమేయం వెలుగులోకి వచ్చి, కోర్టు ఆదేశాలతో ఎఫ్ఐఆర్ నమోదైంది.

అయిన అక్రమార్కులు , అవినీతి అధికారులు సాగిస్తున్న ఈ అగ్నిగుండం ఆట కొనసాగుతూనే ఉంది. దొంగ పత్రాలతో 'చట్టబద్ధత' పొంది, అమాయక ప్రజల జీవితాలను ప్రమాదంలోకి నెట్టేస్తున్న ఈ వ్యవస్థాగత 'కుళ్లు'పై తీవ్ర ఆగ్రహాన్ని, నిరసనను ఈ కథనం ద్వారా సామాజిక కార్యకర్త బాబా గౌడ్ బట్టబయలు చేశారు. ఈ అక్రమాలకు తెర వెనుక ఉన్న అసలు దోషులను, ఈ వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన ఆవశ్యకతను ఈ కథనం ద్వారా బాబా గౌడ్ గట్టిగా డిమాండ్ చేస్తున్నారు!

### తస్మాత్ జాగ్రత్త! రంగుల బ్రోచర్ల వెనుక బందిపోట్ల ఆట

'పల్లవి డిబిఆర్ గార్డెనియా' పేరుతో మెరిసిపోతున్న ఈ నిర్మాణం కేవలం ఒక భూకబ్జాదారుడి ఆస్తి మాత్రమే కాదు.

ఇది జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారుల బరితెగింపుకు నిలువెత్తు నిదర్శనం! సిటీ ప్లానర్ రంజిత్ కుమార్ నిర్లక్ష్యానికి, నిస్సిగ్గుకు పరాకాష్ట! ప్రజలారా, మీ కష్టార్జితాన్ని పణంగా పెట్టకండి! మీరు కొనేది ఫ్లాట్ కాదు, మీ జీవితాలను ప్రమాదంలోకి నెట్టే 'అగ్నిగుండం'!

### లంచానికి 'లిఖితపూర్వక' వారసత్వం, జిహెచ్ఎంసి సంతకంతో దొంగ పత్రాలకు చట్టబద్ధత..

రెవెన్యూ అధికారులు 'ఇది బోగస్, ప్రభుత్వ భూమి' అని స్పష్టంగా నివేదించారు. కళ్ల ముందు కోర్టు కేసు, పోలీసు ఎఫ్ఐఆర్ ఉన్నా జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు లక్షల రూపాయల లంచాలకు ఆశపడి, ఈ అక్రమ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారని ఆరోపించారు.

### బరితెగింపు పరాకాష్ట: 'ఓసి' అంటే 'అవినీతి సర్టిఫికెట్'

కేవలం నిర్మాణ అనుమతులు ఇవ్వడమే కాదు, ఈ మొత్తం భూ కుంభకోణానికి సాక్ష్యంగా ఉన్న ఈ భవనానికి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓసి) జారీ చేయడం వీరి అధికార దుర్వినియోగానికి పరాకాష్ట

### ఓసి అంటే చట్టబద్ధత ధృవీకరణ

– అంటే, దొంగ డాక్యుమెంట్లు, కబ్జా భూమిని జిహెచ్ఎంసి అధికారులు తమ అధికారిక పత్రంతో 'చట్టబద్ధం' చేశారన్నమాట

– ప్రజలను మోసం చేసేందుకు వీరే అక్రమార్కులకు 'టూల్ కిట్' గా మారారు. ఎంగిలి మెతుకులకు ఆశపడి, ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న అవినీతి అధికారులు, తమ లంచాల కోసమే అనుమతులిచ్చినట్లు నిస్సిగ్గుగా ఒప్పుకోవాలి. వారి సంతకం, అభాగ్యుల







జీవితాలకు ఉరితాడులా మారింది.

### సిటీ ప్లానర్ రంజిత్ కుమార్.. మీది నిర్లక్ష్యం కాదు, నేరం

జిహెచ్ఎంసి కమిషనర్ కార్యాలయం కేంద్రంగా వ్యవహరిస్తున్న సిటీ ప్లానర్ రంజిత్ కుమార్ కి ఈ వ్యవస్థ ఏం నేర్పింది.? మీ ముందు అక్రమ నిర్మాణంపై రెవెన్యూ నివేదికలు, ఎఫ్ఐఆర్ కాపీలు ఉన్నా, కేవలం లక్షల లంచాలకు ఆశపడి, వందల మంది అమాయక ప్రజల ఆశలను, కష్టార్జితాన్ని ఎలా పణంగా పెట్టగలిగారు.?

### కొనుగోలుదారుల హెచ్చరిక: దొంగ డాక్యుమెంట్లపై మోజు వద్దు

పల్లవి డిబిఆర్ గార్డెనియాలో ఫ్లాట్ కొంటే, మీరిచ్చే డబ్బు భూ కబ్జాదారుడికి, అవినీతి అధికారులకు అండగా నిలవడమే, భవిష్యత్తులో ఈ నిర్మాణంపై ప్రభుత్వం లేదా కోర్టు కఠిన చర్యలు తీసుకుంటే, మీ కష్టార్జితం కోల్పోయి, ఫ్లాట్ లేకుండా వీధిన పడేది మీరే. ఆకర్షణీయమైన బ్రోచర్లు, తక్కువ ధర ఆశతో జీవితకాల కష్టాన్ని పోగొట్టుకోకండి. ప్రభుత్వ భూమిపై నిర్మించిన భవనానికి జిహెచ్ఎంసి అధికారులు అనుమతి ఇచ్చినా, రేపు ప్రభుత్వమే దాన్ని కూల్చివేసే ప్రమాదం ఉంది. మీ సొమ్ము, మీ రక్షణ – మీ చేతుల్లోనే ఇప్పుడైనా కళ్లు తెరవండి.

### బాబా గౌడ్ డిమాండ్..

వెన్నులో వణుకు పుట్టించే చర్యలు కావాలి, ప్రభుత్వం తక్షణం స్పందించి, ప్రజల పట్ల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలి, పల్లవి డిబిఆర్ గార్డెనియాకు జిహెచ్ఎంసి మంజూరు చేసిన నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌ను తక్షణమే రద్దు చేయాలి, సిటీ ప్లానర్ రంజిత్ కుమార్‌ను, ఈ అక్రమాలకు పాల్పడిన టౌన్ ప్లానింగ్ అధికారులను తక్షణమే సస్పెండ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. వారి ఆస్తులను విచారణ పరిధిలోకి తీసుకురావాలి. అన్యాక్రాంతమైన ఈ ప్రభుత్వ భూమిని తక్షణమే స్వాధీనం చేసుకుని, దానిపై 'ప్రభుత్వ ఆస్తి ఆక్రమణ దారులకు కఠిన శిక్ష' బోర్డు ఏర్పాటు చేయాలి.

### సీఎంగా 10వ సారి ప్రమాణం చేసిన నితీశ్ కుమార్




2లో..

### కొత్త సిటీలో వారికి ఉచిత స్థలం




2లో..

### ప్రతీ రైతు ఇంటికి ప్రజాప్రతినిధులు, అధికారులు



2లో..

### సీఎంగా 10వ సారి ప్రమాణం చేసిన

# నితీశ్ కుమార్

## - హాజరైన మోదీ, చంద్రబాబు



**పాట్నా (ప్రశ్న న్యూస్)** జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీశ్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రిగా పదోసారి ప్రమాణస్వీకారం చేసి రికార్డు సృష్టించారు. పాట్నాలోని గాంధీ మైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా పలువురు జాతీయ నేతలు హాజరయ్యారు. నితీశ్ కుమార్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గాను, నితీశ్ కుమార్ నేతృత్వంలోని కూటమి ఏకంగా 202 సీట్లను కైవసం చేసుకుంది. ఇందులో బీజేపీ 89 స్థానాల్లో గెలుపొందగా, జేడీయూ 85 స్థానాల్లో విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఏర్పాటైన కొత్త మంత్రివర్గంలో బీజేపీ నుంచి 14 మందికి, జేడీయూ నుంచి 9 మందికి చోటు దక్కింది. నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతున్నారు. 2000 సంవత్సరంలో తొలిసారి సీఎంగా ఏడు రోజులు మాత్రమే పనిచేసిన ఆయన, ఇప్పుడు పదోసారి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా నితీశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. "రాజకీయాల్లో ఎంతో అనుభవం, రాష్ట్రానికి మంచి పాలన అందించిన అద్భుతమైన రికార్డు నితీశ్‌కు ఉంది" అని ఆయన కొనియాడారు.

# తెలంగాణలో ఆర్కే పాలన కొనసాగుతోంది

- రేవంత్ రెడ్డి ఇప్పుడేం చేస్తారో చూడాలన్న బండి సంజయ్
- బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనని రేవంత్ రెడ్డి విమర్శిస్తుంటారన్న బండి సంజయ్
- గవర్నర్ ప్రాసిక్యూషన్‌ను అనుమతి ఇవ్వవద్దనే సీఎం కోరుకున్నారని వ్యాఖ్య
- అవినీతిపరుల ఆస్తులను జప్తు చేస్తానని రేవంత్ రెడ్డి గతంలో అన్నారని వెల్లడి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మాజీమంత్రి కేటీఆర్ ప్రాసిక్యూషన్ కు గవర్నర్ అనుమతివ్వడాన్ని స్వాగతిస్తున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇన్నాళ్లు బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని ఎన్నికలకు ముందు ఆరోపించిన సీఎం ఇప్పుడేమంటారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆర్కే అంటే రేవంత్ రెడ్డి, కేటీఆర్ పాలన కొనసాగుతోందన్నారు. వినీతికి పాల్పడే వాళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ మోదీ ప్రభుత్వం సహించదు. కచ్చితంగా చర్యలుంటాయన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. అర్బన్ నక్సల్స్, కమ్యూనిస్టు పార్టీలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి నిప్పులు చెరిగారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కన్పించని కబోధులని అభివర్ణించారు. అమాయకులను రెచ్చగొట్టి ఆయుధాలు చేతపట్టించి వారు చావులకు కారకులైన అర్బన్ నక్సల్స్ సాధించిందేమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం సాధించిందని ఆ పార్టీకి మద్దతిస్తూ రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వాములయ్యారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వాళ్లకు ఏమాత్రం నైతికత ఉన్నా ఆ పదవులకు రాజీనామా చేసి బయటకు వచ్చి వాస్తవాలు మాట్లాడాలని డిమాండ్ చేశారు. నగరాల్లో, పట్టణాల్లో ఏసీ రూముల్లో ఉంటూ బూటకపు ఎన్ కౌంటర్ల గురించి మాట్లాడుతున్న సోకాల్డ్ కమ్యూనిస్టులు, అర్బన్ నక్సల్స్ ఎన్నడైనా లొంగిపోవాలని చెప్పారా? వాళ్లు చనిపోయాక మాత్రం బూటకపు ఎన్ కౌంటర్లని మాట్లాడుతూ పాటలు పాడి శవాలకు నివాళి అర్పించడం తప్ప వాళ్లు చేసిందేమిటి?. ఒకవైపు రాజ్యాంగాన్ని కాపాడాలని వాళ్లే ఆందోళనలు చేస్తారు. ఇంకోవైపు అదే రాజ్యాంగానికి వ్యతిరేకంగా తుపాకీ పట్టి నక్సలిజంలో చేరాలని అమాయకులను రెచ్చగొడతారు? ఇదేం ద్వంద్వ నీతి. అసలు వాళ్లకు స్పష్టత, లక్ష్యం ఉందా? అని ప్రస్నించారు. బీజేపీకి ఒక లక్ష్యం ఉంది. బ్యాలెట్ ను నమ్ముకుని బీజేపీ వరుసగా కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. దాదాపు 20 రాష్ట్రాల్లో అధికారంలో కొనసాగుతోంది. కోట్లాది మందికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందిస్తున్నం. 25 కోట్ల మందిని పేదరికం నుండి బయటకు తీసుకొచ్చినం. కోట్లాది మందికి ఉచితంగా రేషన్ సహా సంక్షేమ పథకాల లబ్ది చేకూరుస్తున్నం. ఆర్థిక ప్రగతిలో భారత్ ను 4వ స్థానానికి తీసుకొచ్చి అమెరికా, రష్యా, చైనా, జపాన్ సరసన చేర్చినం. మా లక్ష్యం 2047 నాటికి వరల్డ్ నెంబర్ వన్ దేశంగా భారత్ ను మార్చేందుకు వికసిత్ భారత్ దిశగా ముందుకు సాగుతున్నాం, మరి మీ లక్ష్యం ఏమిటో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని ఎగ్గొట్టారు? భూమలిచ్చారా? ఉద్యోగాలిచ్చారా? నిరుద్యోగ భ్రుతి ఇచ్చారా? మహిళలకు నెలనెలా రూ.2500 లు ఇచ్చారా? వృద్దులకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారా? మరి కాంగ్రెస్ ప్రభుత్వంలో మీకు నచ్చింది ఏమిటి? ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పదవులు తీసుకుని భాగస్వాములు అవుతున్నారు.? ఆయుధం పట్టిన వాళ్లకు ఆనందం ఉండదు. జీవితాంతం టెన్షనే. తిండి తిప్పలు లేక కుటుంబ సభ్యులకు దూరమై అల్లాడుతుంటే అర్బన్ నక్సలైట్లు మాత్రం ఏసీ గదుల్లో ఎంజాయ్ చేస్తూ మావోయిజం వర్ధిల్లాలి తాడిత పీడిత వర్గాలు ఏకం కావాలంటూ మాయ మాటలు చెబుతూ పబ్బం గడుపు కుంటున్నారు. చిన్నపిల్లలకు తుపాకులిచ్చి కాల్చమని చెప్పడం ఏం సిద్దాంతమని ప్రశ్నించారు.

# తెలంగాణలో మూడు దశల్లో లోకల్ ఎన్నికలు

## - వారంలో షెడ్యూల్, ఎస్ఈసీ సన్నాహాలు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో పంచాయతీ రాజ్ సంస్థల ఎన్నికలు డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు దశలుగా జరిగే అవకాశం ఉంది. నోటిఫికేషన్ ఈ నెలా 26 లేదా 27న ప్రకటించనున్నారు. పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులు ఫ్రీజ్ కావడంతో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. బీసీ రిజర్వేషన్ల వివాదం కారణం ఇప్పటి వరకూ ఆలస్యం అవుతూ వస్తున్నాయి. మొదటి దశ (డిసెంబర్ 11)లో 4,000కు పైగా గ్రామ పంచాయతీలు, 100 ఎంపీటీసీలు కవర్ అవుతాయి. రెండవ దశ (డిసెంబర్ 14)లో మరో 4,000 పంచాయతీలు, మూడవ దశ (డిసెంబర్ 17)లో మిగిలిన 4,769 పంచాయతీల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. మొత్తంగా 12,769 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలకు 1.67 కోట్ల మంది ఓటర్లు అర్హులు, 1 లక్షకు పైగా అభ్యర్థులు పోటీ పడవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు 2020 అక్టోబర్‌లో జరగాల్సినప్పటికీ, బీసీ రిజర్వేషన్ వివాదాలోత ఆలస్యమయ్యాయి. ఆర్టికల్ 243ఈ ప్రకారం ప్రతి 5 సంవత్సరాలకు ఎన్నికలు జరపాల్సినప్పటికీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి మాత్రమే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం పట్టుదల చూపింది. అయితే హైకోర్టు జూన్ 2025లో "సెప్టెంబర్ 30 వరకు పూర్తి చేయాలి" అని ఆదేశించింది. అయితే, బీసీ కమిషన్ నివేదికలు, 42% బీసీ కోటా వివాదాలు, సెప్టెంబర్ 2025లో ప్రకటించిన పాత షెడ్యూల్ పై హైకోర్టు స్టే ఇచ్చింది. తాజా క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి "గ్రామ పంచాయతీలు మాత్రమే డిసెంబర్‌లో జరుగుతాయి, ఎంపీటీసీ/జడ్పీటీసీలు కోర్టు తీర్పు తర్వాత" నిర్వహించాలని నిర్ణయించారు. పంచాయతీలకు రావాల్సిన మూడువేలకోట్ల నిధులు ఆగిపోకుండా పాత రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించాలని అనుకుంటున్నారు. ప్రజాపాలన వారోత్సవాలు తొమ్మిదో తేదీతో పూర్తవుతాయి. ఆ తర్వాత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరిగేలా షెడ్యూల్ ఖరారు చేయనున్నారు.

# కొత్త సిటీలో వారికి ఉచిత స్థలం

## - సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రం దేశ సమగ్రతకు, సాంస్కృతిక ఐక్యతకు దిశానిర్దేశం చేస్తూ ఈశాన్య రాష్ట్రాలతో స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు కీలక ముందడుగు వేసింది. ఈ క్రమంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక చరిత్రాత్మక నిర్ణయాన్ని ప్రకటించారు. హైదరాబాద్‌లోని 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో తొలిసారిగా 'నార్త్ ఈస్ట్ అనుబంధ కేంద్రం' ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని ఉచితంగా కేటాయిస్తామని ఆయన వెల్లడించారు. తెలంగాణ, ఈశాన్య రాష్ట్రాల మధ్య సాంస్కృతిక, కళలు, సాంకేతిక పరిజ్ఞానం, క్రీడలు, ఆవిష్కరణల వంటి అంశాల్లో నిరంతర సహకారం, పరస్పర అవగాహన కోసం హైదరాబాద్ వేదికగా తెలంగాణ, నార్త్ ఈస్ట్ ఇండియా కనెక్ట్ సంస్కృతుల సంగమం, సమృద్ధికి సోపానం పేరుతో ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, గవర్నర్ సతీమణి శ్రీమతి సుధా దేవ్ వర్మ, త్రిపుర గవర్నర్ శ్రీ నల్లు ఇంద్రసేనా రెడ్డి ముఖ్యమంత్రితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రతి ఈశాన్య రాష్ట్రం తమ సొంత భవనాన్ని నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని హామీ ఇచ్చారు. దేశంలో మొట్టమొదటి "నార్త్ ఈస్ట్ అనుబంధ కేంద్రాన్ని" ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేసేందుకు గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ నాయకత్వం వహించాలని ఆయన ప్రత్యేకంగా కోరారు. ఈ అనుబంధ కేంద్రం అస్సాం, అరుణాచల్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర రాష్ట్రాల ప్రజలకు హైదరాబాద్‌లో ఒక సాంస్కృతిక వారధిగా పని చేస్తుంది. ఈ భవన సముదాయాలు ఈశాన్య రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులకు, వృత్తి నిపుణులకు అవసరమైన హాస్టల్ సౌకర్యాలను, రుచికరమైన ఆహారాన్ని అందిస్తాయి. అంతేకాకుండా ఆయా రాష్ట్రాల కళలు, చేతి వృత్తులు, సంస్కృతుల ప్రదర్శనలకు, మార్కెటింగ్ కోసం ఇక్కడ ప్రత్యేక వేదికలు అందుబాటులో ఉంటాయి. పర్యాటక రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రత్యేక విభాగాలు, సాంకేతిక పరిజ్ఞానం, క్రీడలు, ఆవిష్కరణల రంగాలలో నిరంతర సహకారం కోసం ఇది ఒక బలమైన వేదికగా రూపుదిద్దుకుంటుంది. ఇది 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' అనే నినాదాన్ని, ఆత్మవిశ్వాసాన్ని కార్యాచరణలో చూపే మహత్తర ప్రణాళిక. కేంద్ర ప్రభుత్వ ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖతో పాటు 8 రాష్ట్రాలతో కలిసి సమిష్టిగా పనిచేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. త్రిపురకు చెందిన జిష్ణుదేవ్ వర్మ తెలంగాణ గవర్నర్‌గా, తెలంగాణకు చెందిన ఇంద్రసేనారెడ్డి త్రిపుర గవర్నర్‌గా పనిచేయడం ఈ రెండు ప్రాంతాల మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేసిందని ఆయన తెలిపారు. హైదరాబాద్ ఇప్పటికే ఐటీ, ఫార్మా, హెల్త్‌కేర్, స్టార్టప్ వంటి రంగాలలో పెట్టుబడులకు గమ్యస్థానంగా మారింది. ప్రపంచ దేశాలు పెట్టుబడుల కోసం 'చైనా ప్లస్ వన్' వ్యూహాన్ని అనుసరిస్తున్న తరుణంలో తెలంగాణను అంతర్జాతీయ గమ్యస్థానంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రణాళికల్లో ఈశాన్య రాష్ట్రాల ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం. ఇక్కడ స్థిరపడిన వేలాది మంది ఈశాన్య రాష్ట్రాల ప్రజలు, ముఖ్యంగా ఐటీ, హాస్పిటాలిటీ వంటి కీలక రంగాలలో విజయవంతంగా రాణిస్తూ తెలంగాణ సమాజంతో కలిసిపోయి అభివృద్ధికి తోడ్పడుతున్నందుకు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈశాన్య రాష్ట్రాల ప్రజలకు తెలంగాణ రెండో ఇల్లు లాంటిదని ఆయన అభివర్ణించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బృహత్ ప్రణాళికలతో డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ - 2047 గ్లోబల్ సమ్మిట్'కు గవర్నర్ నుంచి సంపూర్ణ సహకారాన్ని ముఖ్యమంత్రి కోరారు. ఈ ఉత్సవాల వేదికగా 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047' లక్ష్యాలను దేశంలోని ప్రతి ప్రాంతానికి, ప్రపంచం నలుమూలలకు తీసుకువెళ్లడంలో 'నార్త్ ఈస్ట్ ఇండియా కనెక్ట్' ప్రతినిధులు సహాయం చేయాలని ఆయన అభ్యర్థించారు. ఈ ఉత్సవాల్లో మంత్రులు జూపల్లి కృష్ణా రావు , పొన్నం ప్రభాకర్ , ధనసరి అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డితో పాటు ఈశాన్య రాష్ట్రాల నుంచి దాదాపు 300 మంది ప్రతినిధులు హాజరై, ఈశాన్య రాష్ట్రాల కళాకారుల ప్రదర్శనలను తిలకించారు.

# ప్రతీ రైతు ఇంటికి ప్రజాప్రతినిధులు, అధికారులు

## - ఏపీ సీఎం చంద్రబాబు వినూత్న కార్యక్రమం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వ్యవసాయ రంగంలో పెనుమార్పుల ద్వారా సాగును లాభసాటి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోంది. ఇందులో భాగంగా పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో ఈ నెల 24 నుంచి కార్యక్రమాలు చేపట్టనుంది. 24వ తేదీ నుంచి 29వ ప్రతీ రైతు ఇంటికి ప్రజాప్రతినిధులు, అధికారులు వెళ్లనున్నారు. డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్ షాపులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుంబంధ రంగాలు, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొననున్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో పాటు రైతు సేవా కేంద్రాల సిబ్బంది సహా 10 వేలమందితో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నదాతల సంక్షేమం కోసం, సాగు విధానంలో తీసుకురావాల్సిన మార్పులపై ముఖ్యమంత్రి ప్రకటించిన పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించే అంశంపై టెలికాన్ఫరెన్స్‌లో ఆయా శాఖలకు దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి మీకోసం రైతన్నా పేరుతో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ఈ కార్యక్రమంలో కీలక భూమిక పోషించనుంది. ఈ సందర్భంగా టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ '17 నెలలుగా రైతుల్ని, వ్యవసాయాన్ని ముందుకు ముందుకెళ్తున్నాం. ఇప్పటికే అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కింద దాదాపు 46.50 లక్షల మందికి పైగా రైతులకు రెండు విడతలుగా రూ.14 వేలు జమ చేశాం. రెండు విడతల్లో కలిపి రూ.6,310 కోట్లు రైతులకు చెల్లించాం. బిందు సేద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పొలం పిలుస్తోంది కార్యక్రమం కూడా చేపడుతున్నామని తెలిపారు. ఇలాంటి వాటితో పాటు వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా అన్నదాతలకు మరింత మేలు చేకూర్చేలా పంచ సూత్రాలను ప్రకటించాం. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని చేపట్టాం. ఈ పంచసూత్రాలను ప్రతి రైతుకే కాకుండా రైతు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలి. రైతులతో పాటు పాడి రైతులు, పౌల్ట్రీ, గొర్రెల పెంపకం దారులు, ఆక్వా, ఉద్యాన, సెరీ కల్చర్ రైతలకూ అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమాన్ని రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది ముందుండి చేపట్టాలి. దీంతో పాటు వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించాలి. ప్రతి రైతు సేవా కేంద్రాల్లో యాక్షన్ ప్లాన్ చేయాలని ఆదేశించారు. రైతులకు వ్యవసాయం గిట్టుబాటు అయ్యేలా ఆధునిక పద్ధతుల ద్వారా పంటలకు మరింత విలువ జోడించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇంటింటికీ వెళ్లి వివరించాలి. శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతుకు గిట్టుబాటు అవుతుంది. ప్రకృతి సేద్యాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నాం. దీని వల్ల భూసార రక్షణతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఇప్పటికే ఆయా ఉత్పత్తులకు సర్టిఫికేషన్‌తో పాటు ట్రేసబిలిటీ చేస్తున్నాం. రైతు బజార్లలోనూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మరింత ప్రమోట్ చేయాలన్నారు. కడపలో ప్రకృతి సాగును కూడా పరిశీలించాను, ఆ సాగు రైతులు చాలా సంతృప్తిగా ఉన్నాయి. ప్రైవేట్ ఎరువుల షాపుల కంటే గ్రోమోర్ కేంద్రాల్లోని ఎరువుల ధర తక్కువగా ఉంది. రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తే ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. రైతుల ఏ పంటలు సాగు చేశారు, వారికి ఎటువంటి సాయం కావాలనేది నేరుగా తెలుసుకోవాలి. సాగులో పురుగుమందుల వినియోగం వల్ల జరిగే నష్టాలను రైతులకు స్పష్టంగా అర్థమయ్యేలా వివరించాలి. దీంతో పాటు తక్కువ వినియోగం వల్ల కలిగే లాభాలను, సేంద్రీయ సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్ ఏ స్థాయిలో ఉందనేది వివరించాలి. పూర్తి వాటర్ మేనేజ్మెంట్ ద్వారా రిజర్వాయర్లను నింపగలిగాం. అలాగే సమర్థ నీటి నిర్వహణ, భూసార పరీక్షలు, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం ఇస్తున్న మద్దతు వంటి విషయాలను రైతులకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

# ఫార్ములా ఈ కేసులో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి

## - అరెస్టు చేసే అవకాశం ఉందా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మాజీమంత్రి కేటీఆర్ ప్రాసిక్యూషన్ కు గవర్నర్ అనుమతివ్వడాన్ని స్వాగతిస్తున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇన్నాళ్లు బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని ఎన్నికలకు ముందు ఆరోపించిన సీఎం ఇప్పుడేమంటారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆర్కే అంటే రేవంత్ రెడ్డి, కేటీఆర్ పాలన కొనసాగుతోందన్నారు. వినీతికి పాల్పడే వాళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ మోదీ ప్రభుత్వం సహించదు. కచ్చితంగా చర్యలుంటాయన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. అర్బన్ నక్సల్స్, కమ్యూనిస్టు పార్టీలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి నిప్పులు చెరిగారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కన్పించని కబోధులని అభివర్ణించారు. అమాయకులను రెచ్చగొట్టి ఆయుధాలు చేతపట్టించి వారు చావులకు కారకులైన అర్బన్ నక్సల్స్ సాధించిందేమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం సాధించిందని ఆ పార్టీకి మద్దతిస్తూ రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వాములయ్యారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వాళ్లకు ఏమాత్రం నైతికత ఉన్నా ఆ పదవులకు రాజీనామా చేసి బయటకు వచ్చి వాస్తవాలు మాట్లాడాలని డిమాండ్ చేశారు. నగరాల్లో, పట్టణాల్లో ఏసీ రూముల్లో ఉంటూ బూటకపు ఎన్ కౌంటర్ల గురించి మాట్లాడుతున్న సోకాల్డ్ కమ్యూనిస్టులు, అర్బన్ నక్సల్స్ ఎన్నడైనా లొంగిపోవాలని చెప్పారా? వాళ్లు చనిపోయాక మాత్రం బూటకపు ఎన్ కౌంటర్లని మాట్లాడుతూ పాటలు పాడి శవాలకు నివాళి అర్పించడం తప్ప వాళ్లు చేసిందేమిటి?. ఒకవైపు రాజ్యాంగాన్ని కాపాడాలని వాళ్లే ఆందోళనలు చేస్తారు. ఇంకోవైపు అదే రాజ్యాంగానికి వ్యతిరేకంగా తుపాకీ పట్టి నక్సలిజంలో చేరాలని అమాయకులను రెచ్చగొడతారు? ఇదేం ద్వంద్వ నీతి. అసలు వాళ్లకు స్పష్టత, లక్ష్యం ఉందా? అని ప్రస్నించారు. బీజేపీకి ఒక లక్ష్యం ఉంది. బ్యాలెట్ ను నమ్ముకుని బీజేపీ వరుసగా కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. దాదాపు 20 రాష్ట్రాల్లో అధికారంలో కొనసాగుతోంది. కోట్లాది మందికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందిస్తున్నం. 25 కోట్ల మందిని పేదరికం నుండి బయటకు తీసుకొచ్చినం. కోట్లాది మందికి ఉచితంగా రేషన్ సహా సంక్షేమ పథకాల లబ్ది చేకూరుస్తున్నం. ఆర్థిక ప్రగతిలో భారత్ ను 4వ స్థానానికి తీసుకొచ్చి అమెరికా, రష్యా, చైనా, జపాన్ సరసన చేర్చినం. మా లక్ష్యం 2047 నాటికి వరల్డ్ నెంబర్ వన్ దేశంగా భారత్ ను మార్చేందుకు వికసిత్ భారత్ దిశగా ముందుకు సాగుతున్నాం, మరి మీ లక్ష్యం ఏమిటో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని ఎగ్గొట్టారు? భూమలిచ్చారా? ఉద్యోగాలిచ్చారా? నిరుద్యోగ భ్రుతి ఇచ్చారా? మహిళలకు నెలనెలా రూ.2500 లు ఇచ్చారా? వృద్దులకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారా? మరి కాంగ్రెస్ ప్రభుత్వంలో మీకు నచ్చింది ఏమిటి? ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పదవులు తీసుకుని భాగస్వాములు అవుతున్నారు.? ఆయుధం పట్టిన వాళ్లకు ఆనందం ఉండదు. జీవితాంతం టెన్షనే. తిండి తిప్పలు లేక కుటుంబ సభ్యులకు దూరమై అల్లాడుతుంటే అర్బన్ నక్సలైట్లు మాత్రం ఏసీ గదుల్లో ఎంజాయ్ చేస్తూ మావోయిజం వర్ధిల్లాలి తాడిత పీడిత వర్గాలు ఏకం కావాలంటూ మాయ మాటలు చెబుతూ పబ్బం గడుపు కుంటున్నారు. చిన్నపిల్లలకు తుపాకులిచ్చి కాల్చమని చెప్పడం ఏం సిద్దాంతమని ప్రశ్నించారు.

# ఐబొమ్మ రవిని ఆరు గంటల పాటు విచారించిన పోలీసులు

## - మొబైల్‌లో దొరకని సమాచారం




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఐ-బొమ్మ ఇమంది రవి మొదటి రోజు విచారణ ముగిసింది. సైబర్ క్రైమ్ పోలీసులు అతనిని సుమారు ఆరు గంటల పాటు విచారించారు. వేలాది సినిమాలను పైరసీ చేసిన రవిని సైబర్ క్రైమ్ పోలీసులు ఇటీవల అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో అతని నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకు రవిని వారం రోజుల పాటు తమ కస్టడీకి ఇవ్వాలని సైబర్ క్రైమ్ పోలీసులు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, న్యాయమూర్తి ఐదు రోజుల కస్టడీకి అనుమతి ఇచ్చారు. ఈ నేపథ్యంలో, అతన్ని మొదటి రోజు అదుపులోకి తీసుకుని బషీర్‌బాగ్‌లోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ప్రశ్నించారు. అతడి బ్యాంకు లావాదేవీలపై ఆరా తీశారు. నెట్‌వర్క్, ఇంటర్నెట్ సోర్సులపై విచారణ జరిపారు. ఇమంది రవిపై ఫారెన్సిక్ యాక్ట్ సెక్షన్‌ను కూడా పోలీసులు చేర్చారు. ఎన్ఆర్ఈ, క్రిప్టో కరెన్సీ, వ్యాలెట్లు, బ్యాంకు ఖాతాలపై విచారణ చేశారు. ఐ-బొమ్మ తిరిగి యాక్టివేట్ కావడంపై కూడా ప్రశ్నించారు. వెబ్‌సైట్, ఐపీ అడ్రస్ సర్వర్లపై కూడా దృష్టి సారించారు. ఐ-బొమ్మ వెబ్‌సైట్‌ను నిర్వహించేందుకు నిందితుడు పలు అడ్రస్‌లు మార్చినట్లు విచారణలో గుర్తించారు. 65 మిర్రర్ ఆపరేటర్ల వివరాలపై పోలీసులు ప్రశ్నించారు. డబ్బుల వివరాలపై కూపీ లాగారు. కాగా, అతని మొబైల్‌లో పోలీసులకు ఎలాంటి సమాచారం లభించలేదని తెలుస్తోంది. తన మొబైల్‌లో కేవలం ఫుడ్ డెలివరీ యాప్స్‌ను మాత్రమే అతను ఉంచాడు. రవిని మరో నాలుగు రోజులు సైబర్ క్రైమ్ పోలీసులు ప్రశ్నించనున్నారు.

# కాంగ్రెస్ బీసీ హామీలు నెరవేర్చాలి:

## బీసీ హక్కుల పోరాట సమితి

మంచిర్యాల, : మంచిర్యాల పట్టణంలో గురువారం జరిగిన జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో బీసీ ఫెడరేషన్లు, సహకార సంఘాలు, కార్పొరేషన్లకు 10 లక్షల ఆర్థిక సహాయం చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా నిధులు విడుదల చేయలేదని విమర్శించారు. బీసీ సమాజాన్ని కాంగ్రెస్ మోసం చేసిందని, ఇప్పటికైనా మేనిఫెస్టో ప్రకారం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మార్కెట్‌లో నీటి నిల్వ సమస్యపై

# సబ్ కలెక్టర్ పరిశీలన

సిర్పూర్, : కాగజ్‌నగర్ పట్టణంలోని మేయిన్ మార్కెట్‌లో రోడ్డుపై నీరు నిల్వ ఉండటంతో దుకాణ యజమానులు, వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోకపోవడంతో, వ్యాపారస్తులు సబ్ కలెక్టర్ శ్రద్దా శుక్లాకు వినతిపత్రం అందించారు. గురువారం సబ్ కలెక్టర్ ఆ ప్రాంతాన్ని పరిశీలించి, త్వరలో డ్రైనేజ్, కల్వర్ట్ నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి బీసీ ఉద్యమ జేఏసీ అభ్యంతరం



ఆసిఫాబాద్,: రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధంగా కాకుండా పార్టీ పరంగా కేటాయించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించడంపై బీసీ ఉద్యమ జేఏసీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కొమురం భీం జిల్లాలో ధర్నా నిర్వహించి, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేసిన తర్వాతే ఎన్నికలు జరపాలని, దీనిపై ముఖ్యమంత్రితో కలిసి అఖిలపక్షం ఢిల్లీ వెళ్లాలని జేఏసీ చైర్మన్ రుపునర్ రమేష్ డిమాండ్ చేశారు.

## కాగజ్ నగర్‌లో నూతన శాఖా

# గ్రంథాలయ భవనం నిర్మాణం: ఎమ్మెల్యే

చెన్నూరు, : ఆసిఫాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గురువారం అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారితో కలిసి సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు జ్యోతి ప్రజ్వలన చేశారు. కాగజ్ నగర్ పట్టణంలో కూడా ఆసిఫాబాద్ మాదిరిగా నూతన శాఖా గ్రంథాలయ భవనం నిర్మిస్తామని, ప్రతి మండల కేంద్రంలో లైబ్రరీలను ఏర్పాటు చేసి విద్యార్థులు, నిరుద్యోగులకు మరింత ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ప్రకటించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రావణి కుటుంబానికి న్యాయం కోసం చలో కలెక్టరేట్ పిలుపు

బెల్లంపల్లి, : %కుల దురహంకార హత్యకు గురైన శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపి నిందితులకు కఠిన శిక్ష విధించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కుటుంబానికి 25 లక్షల ఎక్స్‌గ్రేషియా, 5 ఎకరాల భూమి, ఇందిరమ్మ ఇల్లు, కుటుంబ సభ్యునికి ఉద్యోగం ఇవ్వాలంటూ నవంబర్ 22న జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో రావాలంటూ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఎస్‌పి ఎం గ్రౌండ్‌లో వాకర్స్‌కి కరపత్రాలు పంపిణీ చేశారు.

## కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్



కోరుట్ల, : మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట్, రాఘవపేట్, ఓబులాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం సందర్శించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ, సౌకర్యాలు, ధాన్యం వాహనాల రాకపోకలను పరిశీలించి, ట్రక్‌షీట్లలో నమోదైన ధాన్యం వివరాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, డీసీఓ మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ లీకేజీ పనులు రేపటిలోగా పూర్తి:

# మున్సిపల్ కమిషనర్

జగిత్యాల, : జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో గురువారం మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ పనులను పరిశీలించారు. రేపటిలోగా లీకేజీ పనులు పూర్తవుతాయని, ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరుగుతుందని కమిషనర్ తెలిపారు. రేపు మధ్యాహ్నం లేదా ఎల్లుండి మిషన్ భగీరథ నీటి సరఫరా పునరుద్ధరించబడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ సూపర్వైజర్ దినేష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో

# బీటెక్ విద్యార్థి దుర్మరణం

ధర్మపురి, : శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి సిద్దార్థ్ (22) మృతి చెందాడు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలానికి చెందిన సిద్దార్థ్ నర్సాపూర్‌లో ఉంటూ వర్ధమాన ఇంజనీరింగ్ కాలేజ్లో బీటెక్ చదువుతున్నాడు. మంగళవారం నర్సాపూర్ నుంచి కాలేజ్ వైపు బైకుపై వెళుతుండగా, మార్గమధ్యలో ఆటో ట్రాలీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి, చికిత్స పొందుతూ మరణించాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నిమిషాల వ్యవధిలోనే ముగిసిన విచారణ

### - అక్రమాస్తుల కేసులో నాంపల్లి కోర్టుకు హాజరైన వైసీపీ జగన్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అక్రమాస్తుల కేసులో వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి నాంపల్లిలోని సీబీఐ కోర్టులో హాజరయ్యారు. ఉదయం ప్రత్యేక విమానంలో బేగంపేట వచ్చిన ఆయనకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి నాంపల్లి కోర్టు వరకు ర్యాలీగా బయల్దేరి వెళ్లారు. దాదాపు ఐదేళ్ల తర్వాత ఆయన ఈ కేసుల్లో కోర్టుకు హాజరయ్యారు. కోర్టులో దాదాపు అరగంటపాటు గడిపారు. 11.40గంటలకు కోర్టుకు వచ్చిన జగన్ 12.15గంటలకు బయటకు వెళ్లిపోయారు. జగన్ రెడ్డి ఉదయం తొమ్మిది గంటలకు తాడేపల్లిలో బయలుదేరారు. ప్రత్యేక విమానంలో బేగంపేట చేరుకున్నారు. అక్కడ్నుంచి నాంపల్లి కోర్టుకు పదకొండున్నరకు చేరుకున్నారు. పన్నెండున్నర వరకు కోర్టులో ఉన్నారు. అక్కడ విచారణ పూర్తి అయిన తర్వాత జగన్ లోటస్ పాండ్‌కు వెళ్లారు. చాలా కాలంగా జగన్ మోహన్ రెడ్డి లోటస్ పాండ్‌లో ఉండటం లేదు. చాలా ఏళ్ల తర్వాత లోటస్ పాండ్‌కు వచ్చిన జగన్ అక్కడ మధ్యాహ్నం భోజనం చేసి కొందరు నేతలను కలిసి మళ్లీ బేగంపేటకు చేరుకుంటారు. అక్కడ నుంచి ప్రత్యేక విమానంలో బెంగళూరు వెళ్తారు. జగన్ మీదున్న సీబీఐ, ఈడీ కేసులు 2012లో విచారణ ప్రారంభమయ్యాయి. అక్రమ ఆస్తులు, క్విడ్ ప్రో కో ద్వారా ఆస్తులు కూటబెట్టారని తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని తన వ్యాపారా సామ్రాజాన్ని నిర్మించుకున్నారు సీబీఐ, ఈడీ దర్యాప్తు చేస్తున్నాయి. ఈ క్రమంలో ఇప్పటి వరకు కోర్టులో 11 ఛార్జిషీట్‌లు దాఖలు అయ్యా. వాటిపై విచారణ సాగుతోంది. ఆయన ఈ కేసుల విచారణకు 2020జనవరి 10 హాజరయ్యారు. తర్వాత తాను ముఖ్యమంత్రి హెూదాలో కోర్టుకు హాజరైతే ప్రజా ధనం వృథా అవుతుందని చెప్పి మినహాయింపు పొందారు. ఇప్పుడు మాజీ సీఎంగా ఉన్నప్పుడు వీక్లీ పిటిషన్లు వేసి అనుమతి తీసుకున్న జగన్, ఇప్పుడు పార్టీ అధ్యక్షుడిగా 'బిజీ'గా ఉన్నారని వాదనలు చేస్తూ వచ్చారు. అయితే ఈ నెల 11న యూరప్ పర్యటన తర్వాత కోర్టుకు హాజరు కావాలని న్యాయమూర్తి గట్టిగానే చెప్పారు. అయినా సరే ఆయన కోర్టుకు రాకుండా వీడియో కాన్ఫరెన్స ద్వారా హాజరవుతానని చెప్పుకొచ్చారు. దీన్ని కోర్టు అంగీకరించలేదు. కచ్చితంగా కోర్టు రావాల్సిందేనంటూ స్పష్టం చేయడంతో ఇప్పుడు రావాల్సి వచ్చింది.

### ప్లేస్ ఏదైనా అదే రప్పా రప్పా

అక్రమాస్తుల కేసులో కోర్టుకు జగన్ హాజరైన వేళ వైసీపీ శ్రేణులు కోర్టు ప్రాంగణంలో హడావుడి చేశారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ సీఎం సీఎం అంటూ నినాదాలు చేశారు. 2029లో 88 సీట్ల మేజిక్ ఫిగర్ దాటిన తర్వాత గంగమ్మ జాతరే అంటూ హెచ్చరించారు. రప్పా రప్పా ఉంటుందని వార్నింగ్ ఇచ్చే ప్లకార్డులు ప్రదర్శించారు.

జగన్ మోహన్ రెడ్డి బేగంపేటలో విమానం దిగినప్పటి నుంచి నాంపల్లి కోర్టుకు వెళ్లే వరకు హంగామా చేశారు. జగన్ మోహన్ రెడ్డి కూడా తన కారు నుంచి బయటకు వచ్చి వారందరికీ అభివాదం చేశారు. రోడ్లపై వైసీపీ శ్రేణుల హడావిడితో భారీగా ట్రాఫిక్ జామ్ అయిపోయింది. బేగంపేట పరిసరాల్లో వాహనాలు నిలిచిపోయాయి. జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# రిజర్వేషన్లు 50 శాతం మించకుండా

### - ప్రభుత్వానికి డెడికేషన్ కమిషన్ నివేదిక

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై డెడికేషన్ కమిషన్ గురువారం రాష్ట్ర ప్రభుత్వానికి కీలక నివేదికను సమర్పించింది. రిజర్వేషన్లు 50 శాతం మించకుండా సిఫారసు చేసింది. రిజర్వేషన్ల అంశాన్ని తేల్చడానికి ప్రభుత్వం డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో పంచాయతీలు, వార్డుల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా నివేదిక సమర్పించింది. డెడికేషన్ కమిషన్ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయనుంది. ఈ నెల 24వ తేదీలోపు ఎన్నికల తేదీలను ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇటీవల హైకోర్టు ఆదేశించింది. ఈ క్రమంలో అదే రోజున విచారణ జరపనుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 24న హైకోర్టు విచారణకు ముందే రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రక్రియను పూర్తి చేయాలని నిర్ణయించింది. ఈ నెల 24 లేదా 25న షెడ్యూల్ ప్రకటించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధమైంది. తెలంగాణ వ్యాప్తంగా 12,733 పంచాయతీలు, 1,12,288 వార్డుల్లో డిసెంబర్ 16 వరకు మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు పూర్తి చేసేలా కసరత్తు చేస్తోంది.

## ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి.. స్పందించిన మంత్రి

పెద్దపల్లి, : ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామ శివారులో సిరిసిల్ల డిపోనకు చెందిన ఆర్టీసీ డ్రైవర్‌పై ఓ వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. కారుకి సైడ్ ఇవ్వలేదనే కారణంతో బస్సును వెంబడించి బస్సు డ్రైవర్ బాలరాజ్‌పై దాడికి పాల్పడగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. విధుల్లో ఉన్న డ్రైవర్‌పై దాడి చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ మహేష్ బి.గితేతో మంత్రి ఫోన్‌లో మాట్లాడారు. దాడి ఘటనపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా రవాణా వ్యవస్థలో ప్రయాణికుల కోసం నిరంతరం శ్రమిస్తున్న ఆర్టీసీ డ్రైవర్లపై దాడి చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొంటూ ఆర్టీసీ ఉద్యోగులకు మనోధైర్యాన్ని కల్పించారు.

## పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటుదాం

మంథని, : పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా భాజపా మద్దతు తెలిపే అభ్యర్థిని సర్పంచిగా గెలిపించుకుని సత్తా చాటాలని కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. హుజూరాబాద్‌లో నిర్వహించిన పార్టీ సమావేశంలో మాట్లాడారు. భాజాపా బలపరిచే అభ్యర్థికి ఓటు వేస్తేనే గ్రామాలు బాగుపడుతాయని, కేంద్రం నుంచి వచ్చే నిధులే పంచాయతీలకు వరంగా మారుతున్నాయన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలపై నియోజకవర్గ పరిధిలో ఈ నెల 26వ తేదీ నుంచి కాషాయ సమరభేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా ప్రజల నుంచి ఊరూరా సంతకాల్ని సేకరిస్తామన్నారు. చిత్తశుద్ధి లేకపోవడం వల్లనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్నాళ్లుగా పంచాయతీ ఎన్నికలను నిర్వహించలేదన్నారు. ఇప్పుడూ కేంద్రం నుంచి వచ్చే నిధుల కోసమే నిర్వహించాలనుకుంటుందని విమర్శించారు.

## అపెరల్ పార్క్‌లో వస్త్రోత్పత్తులపై ఆరా

రామగుండం, : సిరిసిల్లలోని అపెరల్ పార్క్‌లో ఏర్పాటు చేసిన పరిశ్రమలను ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ సందర్శించారు. వస్త్ర తయారీ దశలను పరిశీలించారు. ఎగుమతి వివరాలు తెలుసుకున్నారు. అక్కడి కార్మికులతో మాట్లాడారు. వీవింగ్ షెడ్లను పరిశీలించారు. చేనేత, జౌళిశాఖ ఏడీ రాఘవరావు, తహసీల్దార్ మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులతో కలిసి నిర్వహించిన సమీక్షలో ఇన్‌ఛార్జి కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు.

## పాల్వంచలో విద్యుత్ ఘాతంతో

# ఇంట్లో అగ్నిప్రమాదం, భారీ నష్టం

కొత్తగూడెం, : పాల్వంచ మండలం రంగాపురం గ్రామంలో గురువారం ఉదయం 11 గంటలకు బానోత్ రవీందర్ ఇంట్లో విద్యుత్ ఘాతంతో అగ్నిప్రమాదం సంభవించింది.

ఇంట్లో ఎవరూ లేని సమయంలో జరిగిన ఈ దుర్ఘటనలో టీవీ, ఫ్రీజ్, డబల్ కాట్ మంచం, మూడు క్వింటాల బియ్యం, 30,000 నగదు, ఇతర విలువైన సామాగ్రి దగ్ధమయ్యాయి. పాల్వంచ తహసిల్దార్ దారా ప్రసాద్, ఆర్. ఐ నలిన్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి, బాధిత నిరుపేద కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## యూనివర్సిటీ ప్రారంభోత్సవ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలన

భద్రాచలం, : ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా, డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం పరిశీలించారు. ఆడిటోరియం, అకాడమిక్ బ్లాక్ రిపేర్ పనులు, విద్యార్థుల హాస్టళ్లు, మెస్ పనుల పురోగతిని సమీక్షించి, పనులు అత్యున్నత నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రారంభోత్సవం జిల్లాకు ప్రతిష్ఠాత్మకమని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## తండ్రి దాడిలో ప్రాణాలు దక్కించుకున్న చిన్నారి

పినపాక, : ఖమ్మంలో గురువారం నేరడకు చెందిన భాస్కర్, తన భార్య సాయివాణిని కత్తితో గొంతు కోసి దారుణంగా హత్య చేశాడు. ఇద్దరూ గొడవల కారణంగా విడిగా ఉంటున్నారు. సాయివాణి తలుపు తీయగానే భాస్కర్ దాడికి పాల్పడ్డాడని, అడ్డుకునేందుకు ప్రయత్నించిన కూతురిపై కూడా దాడి చేసి మూడు వేళ్లను తెగగొట్టాడని తెలిసింది. భాస్కర్ మొదట కూతురిని చంపేందుకు ప్రయత్నించినా ఆమె చాకచక్యంగా తప్పించుకుంది.

## ఖమ్మంలో రోడ్డుపై కుప్పకూలిన

# వలస కూలీకి స్థానికుల సాయం

అశ్వారావుపేట, : ఖమ్మం నగరంలోని గాంధీ చౌక్ వద్ద పనిమీద వచ్చిన జానీ అనే వలస కూలీకి అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో రోడ్డుపై కుప్పకూలాడు. సంఘటనను గమనించిన నాగుల్ మీరా, వెంకీ సాహెబ్, వెంకటేష్ వెంటనే స్పందించి అతన్ని రోడ్డుపై నుండి సురక్షితంగా పక్కకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. అంబులెన్స్ చేరుకునే వరకు బాధితుడిని స్థిరంగా ఉంచేందుకు స్థానికులు సహకరించారు.

## బండి సుజాత భర్తకు

# రూ.12,000 ఆర్థిక సాయం



జనగామ, : వరంగల్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకురాలు బండి సుజాత భర్త బండి నగేష్ కాలుకు శస్త్రచికిత్స చేయించుకోవాల్సిన నేపథ్యంలో, వి ఏ కే ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మరియు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ గురువారం ?12,000 ఆర్థిక సహాయం అందించారు. గత 16 ఏళ్లుగా వి ఏ కే సమైక్య ఫౌండేషన్ పేద కుటుంబాలకు ఉచిత బియ్యం, కంటి శిబిరాలు, విద్యా సహాయం, వైద్య సహాయం వంటి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సముద్రాల పరమేశ్వర్, కనుకుంట్ల రంజిత్ కుమార్, అపురూప రజనిష్ నేత, కొంతం సందీప్, తమ్మిశెట్టి క్రాంతి పాల్గొన్నారు.

# స్వీయ పరిశుభ్రతే ఆరోగ్య రక్షణ

- బోయినిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి : డాక్టర్ కార్తీక్
- సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన





బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో గురువారం సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బోయినిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ, "శీతాకాలంలో జలుబు, దగ్గు, వైరల్ ఫీవర్ వంటి సీజనల్ వ్యాధులు ఎక్కువగా వస్తాయి. చిన్న పిల్లలు పరిశుభ్రతను పాటించకపోతే రోగాల బారిన పడే అవకాశం ఎక్కువ. ప్రతిరోజూ సబ్బుతో చేతులు కడుక్కోవడం, శుభ్రమైన నీరు తాగడం, ఆహారాన్ని వేడి వేడిగా తీసుకోవడం తప్పనిసరి," అని సూచించారు. అలాగే, "పిల్లల్లో రక్తహీనత కేసులు కూడా పెరుగుతున్నాయి. ఆహారం లో ఐరన్ పోషక పదార్థాలు, పచ్చి కూరగాయలు, పండ్లు తప్పనిసరిగా చేర్చాలి" అని, స్వీయ పరిశుభ్రతే ఆరోగ్య రక్షణ అని అన్నారు. అనంతరం బాలికల వసతి గృహాన్ని సందర్శించిన ఆయన, పిల్లలకు వేడి ఆహారం అందించేలా, ఆహార పదార్థాలపై ఈగలు- దోమలు వాలకుండా వంటశాల పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని వార్డెన్‌కు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ హేమలత, హెల్త్ అసిస్టెంట్ బిల్ల అశోక్, ప్రిన్సిపాల్ రఘునాథ్, ఏఎన్ఎం తిరుమల,ఆశా కార్యకర్త లత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అవసరమైన సామాగ్రి అందజేత



మంథని ( ప్రశ్న న్యూస్) సామాజిక సేవా దృక్పథంతో వితరణ చేసే ఆదర్శప్రాయమైన కార్యక్రమం దాతల సహకారంతో కొనసాగుతున్నది. ఈ క్రమంలోనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-ఆరెంద విద్యార్థులకు టై,బెల్ట్,ఐడి కార్డ్, హౌస్ రిప్రెజెంటేషన్ బ్యాడ్జ్ లు, స్పోర్ట్స్ టీషర్ట్ లు ప్యాంట్ లను శు



క్రవారం రోజున వితరణ చేయడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల- ఆరెంద ప్రధానోపాధ్యాయులు ఈదులపల్లి నరసింహారావు తమ మాతృమూర్తి కీ. శే. ఈదులపల్లి విజయలక్ష్మి స్మారకార్థం విద్యార్థులకు పై సామాగ్రిని వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తండ్రి కీ.శే ఈదులపల్లి సత్యనారాయణ రావు జ్ఞాపకంగా గతంలో ప్రాథమికోన్నత పాఠశాల- చిల్లపల్లి యందు ఇదేవిధంగా వివిధ సామాగ్రి ఉపకరణాలను వితరణ చేశానని, ఇదే విధంగా ఇప్పుడు కూడా తమ తల్లి గారి పేరిట ఆరెంద పాఠశాల యందు వితరణ గావించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు తనకు తోచిన ఇట్టి చిన్న సహాయాన్ని అందించడం తనకు చాలా సంతృప్తికరంగా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. తమ ఆరెంద పాఠశాల విద్యార్థులకు వారు గావించిన వితరణ పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆశిస్తూ వారి ఈ సహాయాన్ని సి ఆర్ పి మల్లయ్య, ఉపాధ్యాయులు బి శ్రీలత, సువార్త, శ్రీవాణి, గియాజుద్దీన్, సహేందర్, మమత, జి శ్రీలత, అమన్, ఏ ఏ పి సి చైర్మన్ ప్రేమలత, గ్రామస్తులు విద్యార్థులు కొనియాడారు.

## చెరువులో దూకి కార్పొరేటర్ ఆత్మహత్యాయత్నం

మేడ్చల్, : సఫిల్ గూడ చెరువులో అభివృద్ధి పనులు చేపట్టే విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు.

వివరాల్లోకి వెళ్తే.. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ అధికారులు సఫిల్ గూడ చెరువులో అభివృద్ధి పనుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మల్కాజిగిరికి చెందిన కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ ఆరోపించారు. దీంతో గురువారం చెరువులో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అధికారులు, స్థానికులు ఆయనకు నచ్చజెప్పి బయటకి తీసుకొచ్చారు.

## హైదరాబాద్‌లో 162 కి.మీ. మెట్రో విస్తరణ:

ఖైరతాబాద్,: హైదరాబాద్‌లో సుమారు 162 కిలోమీటర్ల కొత్త మెట్రో మార్గాల ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని కేంద్రమంత్రి మనోహర్లాల్ ఖట్టర్ తెలిపారు. వచ్చే మార్చి నాటికి ఏ కారిడార్లు సాధ్యమో, విస్తరణ స్థాయి ఎంత వరకూ ఉండాలో స్పష్టమైన నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన చెప్పారు. ఈ నిర్ణయాలతో హైదరాబాద్ దశలవారీగా వేగవంతమైన అభివృద్ధి దిశగా అడుగులు వేయనుందని మంత్రి పేర్కొన్నారు.

# హైదరాబాద్ మెట్రోలో ప్రయాణికుల భద్రతకు పెద్దపీట

కూకట్‌పల్లి, : హైదరాబాద్ మెట్రో అధికారులు ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి స్టేషన్లో ఆధునిక సీసీటీవీ నిఘా, కఠిన భద్రతా తనిఖీలు నిర్వహిస్తూ ప్రయాణికుల రక్షణను పటిష్టం చేస్తున్నారు. ముఖ్యంగా పేస్మేకర్లు, గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు, గర్భిణీ స్త్రీలకు పూర్తిగా సురక్షితమైన స్కానర్లను ఏర్పాటు చేయడం మెట్రో భద్రతా ప్రమాణాలకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రయాణికుల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని మెట్రో స్పష్టం చేసింది.

# నోబెల్ అందుకున్న మొదటి

# సముద్రం నీలిరంగులో ఎందుకుంటుంది.?

### ఆకాశం నీలి రంగులోనే ఉండటానికి కారణం ఏంటి.?

### పగలు నక్షత్రాలు ఎందుకు కనపడవు.?

ఇలాంటి ప్రశ్నలకు తన పరిశోధనలతో శాస్త్రీయంగా నిరూపించిన అత్యున్నత ప్రతిభావంతుడు డాక్టర్ సర్ సీవీ రామన్. కేవలం రూ. 200 ఖరీదుచేసే పరికరాలతోనే తన ప్రయోగాన్ని చేపట్టి విజయం సాధించారు. ఆ ప్రయోగానికే నోబెల్ బహుమతి అందుకున్నారు. సైన్సులో ఎవరూ చేయలేని సాహసాలను అత్యంత సునాయాసంగా చేధించి ప్రపంచ వినువీధిలో భారత కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన ధృవతార సర్ చంద్రశేఖర్ వెంకటరామన్ (సీవీ రామన్). వైజ్ఞానిక రంగంలో తొలి నొబెల్ అందుకున్న కాంతి పుంజం. ప్రతిష్టాత్మక భారతరత్న అందుకున్న తొలి విజ్ఞాన కెరటం. ఒక్క మాటలో చెప్పాలంటే వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా మారాడు ఈ విజ్ఞాన యోధుడు. అది మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీ. అక్కడ పని చేసే ప్రముఖ ఇంగ్లిష్ ప్రొఫెసర్ ఇలియట్ ప్రముఖ ఇంగ్లిష్ ప్రొఫెసర్ ఇలియట్ డిగ్రీ తరగతి గదిలోకి ప్రవేశించారు. తరగతి గదిలో ఓ అబ్బాయిని చూసి ఆశ్చర్యపోయారు. అతను మూడో వరుసలో కూర్చున్నాడు. ఆవిద్యార్థిని చూసి ఆశ్చర్యంతో..'నీవు ఈ క్లాసు విద్యార్థివేనా?' అని ప్రశ్నించాడు. ఆ విద్యార్థి లేచి నిలబడి.."ఔను, సర్ నేను ఈ తరగతి విద్యార్థినే. కాని నా వయసు 13 ఏళ్లు. నేను ఇంటర్ మిడియట్ విద్యను వాల్టేర్ కాలేజీలో పూర్తి చేశాను. నా పేరు సి.వి. రామన్" అని సమాధానం నిర్భయంగా చెప్పాడు. అంతటితో ఆగకుండా ఆ ప్రొఫేసర్? ఆ విద్యార్థికి వివిధ రకాల ప్రశ్నలు అడిగాడు. ప్రొఫెసర్? అడిగిన ప్రతి ప్రశ్నకు ఎలాంటి తడబాటు లేకుండా చకచక సమాదానాలు చెప్పిన ఆ విద్యార్తిని చూసిన ప్రొఫెసర్, ఆ బాలుని తెలివితేటలకు ముగ్ధదయ్యాడు. నాటి నుంచి ప్రొఫెసర్ ఇలియట్ ప్రియశిష్యులలో ఒకడయ్యాడు సి.వి. రామన్. సర్? సీవి రామన్? పూర్తి పేరు చంద్రశేఖర్ వెంకటరామన్. 1888 నవంబర్ 7 వ తేదీన తమిళనాడులోని తిరుచునాపల్లి సవిరీపంలోని అయ్యన్ పెటాయ్ అనే గ్రామంలో జన్మించాడు. తండ్రి చంద్రశేఖర్ అయ్యర్, తల్లి పార్వతి అమ్మాళ్. వారిది మధ్య తరగతి కుటుంబం. తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుండేవారు. రామన్ విశాఖపట్నంలో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తిచేశారు. చిన్నతనం నుంచి విజ్ఞాన శాస్త్ర విషయాల పట్ల అమితమైన ఆసక్తిని ప్రదర్శించేవారు. ఆయన తండ్రి భౌతిక అధ్యాపకులవడం, అతనిని భౌతికశాస్త్రం వైపుమరింత కుతూహలం పెంచుకునేలా చేసింది. చిన్నతనం నుంచి తెలివైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్న రామన్ తన 12వ ఏట మెట్రిక్యులేషన్ (ఫిజిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించి) పూర్తి చేశాడు. 1907లో ఎంఎస్సీ (ఫిజిక్స్)లో యూనివర్సిటీలో ప్రథమ స్థానంలో నిలిచారు. తన సివి రామన్ ఫిజిక్స్ నుంచి పీజీ పూర్తి చేసింనందున భౌతిక శాస్త్రంలో పరిశోధనలు ప్రారంభించారు. తన 18వ ఏటనే కాంతికి సంబంధించిన ధర్మాలపై రాసిన వ్యాసం లండన్ నుంచి వెలువడే ఫిలసాఫికల్ మేగజైన్‌లో ప్రచురితమైంది. ఆయనలోని పరిశోధనాభి రుచిని పరిశీలించిన అధ్యాపకులు ప్రోత్సహించి ఇంగ్లాండు వెళ్లి పరిశోధన చేయమన్నారు. కానీ, అందుకు రామన్? ఆరోగ్యం సహకరించలేదు. అతని ఆరోగ్య పరిస్తితులు తెలిసిన వైద్యులు ఇంగ్లండ్ వాతావరణంలో ఇబ్బందులు ఎదుర్కొంటావని హెచ్చరించారు. అంతే ఆయన ఇంగ్లండ్ ప్రయాణం రద్దు చేసుకున్నాడు. అనంతరం ఎంఏ చదివి ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగంలో చేరారు. ఉపాధ్యాయ వృత్తిలో 1917లో ప్రభుత్వ ఫైనాన్స్ ఉద్యోగానికి రాజీనామా చేసిన రామన్.. యూనివర్సిటీ ఆఫ్ కలకత్తాలో ఫిజిక్స్ లెక్చరర్‌గా చేరారు. అదే సమయంలో కలకత్తాలోని ఇండియన్ అసోసియేషన్ ఫర్ ది కల్టివేషన్ ఆఫ్ సైన్స్ (ఐఏసీఎస్)లో పరిశోధనను కొనసాగించాడు. ఈ సమయంలో ఎంతోమంది ఆయనకు శిష్యులయ్యారు. వారిలో చాలా మంది జాతీయ స్థాయిలో తర్వాత కాలంలో ప్రముఖ శాస్త్రవేత్తలుగా ఎదిగారు.

### బాల్యంలోనే గోల్డ్‌మెడల్..

1920 ఫిబ్రవరి 28న కె.ఎస్ కృష్ణన్‌తో సహా ఐఏసీఎస్‌లో కాంతి విక్షేపణంపై పరిశోధన చేయడం ప్రారంభించారు.తర్వాత కాలంలో ఇది రామన్ ఎఫెక్ట్‌గా రూపుదిద్దుకుంది. రామన్ ఎఫెక్ట్ అన్వేషణలో కె.ఎస్ కృష్ణన్ పాత్ర కూడా ఎంతో ఉంది. కానీ ఆశ్చర్యకరంగా ఆయన నోబెల్ పురస్కారాన్ని ఉమ్మడిగా అందుకోలేక పోయారు. కానీ, నోబెల్ పురస్కార ప్రసంగంలో ఆయన పేరును ప్రముఖంగా ప్రస్తావించ డం గమనార్హం. సముద్రపు నీటిపై సూర్యకాంతి పడినప్పుడు ఆ కాంతి లోని నీలం రంగు ఎక్కువగా పరిక్షేపం చెంది మన కంటికి చేరడం వల్లనే సముద్రం నీలంగా కనిపిస్తుంది ఇది రామన్ ఎఫెక్ట్ ఫలితం. "కాంతి కిరణాలు ఒక ద్రవ పదార్థంపై పడినప్పుడు ఆ కాంతి పరిక్షేపం చెందుతుంది. అంటే కాంతి కిరణాల్లోని ఫోటాన్ కణాలు, ద్రవ పదార్థాల పరమాణువులపై పడి పరిక్షేపం చెందుతాయి. చాలా ఫోటాన్లు పడేటప్పటి పౌనఃపున్యంలోనే చెదిరిపోతే, కొన్ని ఫోటాన్లు మాత్రం అంతకు తక్కువ పౌనఃపున్యంతో పరిక్షేపం చెందుతాయి. అంటే పడిన కాంతిలో కొంత భాగం మాత్రం వేరే పౌనఃపున్యంతో వెనుదిరుగుతుంది. ఇదే రామన్ ఎఫెక్ట్. దీని ద్వారా రసాయనిక పదార్థాలలో అణు, పరమాణు నిర్మాణాల పరిశీలన చేయవచ్చు. పలు పరిశ్రమల్లో కృత్రిమ రసాయనిక సమ్మేళనాలను కూడా పరీక్షించవచ్చు.

### నోబెల్ బహుమతి పొందిన తొలి శాస్త్రవేత్త..

భారతదేశంలోనేగాక ఆసియా ఖండంలోనూ నోబెల్ అందుకున్న మొదటి శాస్త్రవేత్త సర్.సి.వి రామన్. భౌతిక శాస్త్రంలో 'రామన్ ఎఫెక్ట్'కుగానూ ఆయనకు 1930లో నోబెల్ బహుమతి లభించింది. అనంతరం 1954లో భారత ప్రభుత్వం ఆయనను భారతరత్న పురస్కారంతో సత్కరించింది. అత్యంత ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందిన రామన్‌ను 1924లో ఇంగ్లండ్ రాయల్ సొస్కెటీ సభ్యత్వం, 1928లో సర్ బిరుదు దక్కింది. ప్రతిష్మాత్మకమ్మైన ఫ్రాంక్లిన్ మెడల్ 1947లో లభించింది. సి.వి. రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొని ప్రపంచాన్ని సంభ్రమాశ్చర్యాలలో ముంచాడు. తన అనన్య సామాన్య పరిశోధనా సామర్థ్యంతో ఫిజిక్స్ రంగంలో రామన్ ఎఫెక్ట్ కనుగొని చరిత్ర సృష్టించిన ఫిబ్రవరి 28 నే జాతీయ స్కెన్స్ దినోత్సవంగా జరుపుకొంటున్నాం. 1987 ఫిబ్రవరి నుండి ప్రతీ సంవత్సరం జాతీయ స్కెన్స్ దినోత్సవంగా భారత ప్రభుత్వం అధికారకంగా జరుపుతోంది. విజ్ఞాన ఆవిష్కరణల్లో భారతీయులకు నోబుల్ రావడం గగనం. అలాంటిది సర్ సీవీ రామన్ ఆ ఘనత సాధించారు. అంతేకాదు, విజ్ఞాన శాస్త్రంలో ఆఘనత సాధించిన ఏకైక ఆసియా వాసిగానూ ఖ్యాతిగడించారు. పరిశోధనల కోసం భారతీయులు విదేశాలకు వెళ్లడమేంటి.? విదేశీయులే, పరిశోధనల కోసం ఇక్కడకు రావాలని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి రామన్. రామన్ ముందు వరకూ స్కెన్స్‌లో నోబెల్ బహుమతులు పాశ్చాత్యులకే దక్కేవి. కానీ, రామన్ అచ్చమైన భారతీయునిగా ఈ గడ్డపైనే చదువుకొని, తలమానికమ్మైన పరిశోధన జరిపి స్కెన్సులో దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబుల్



సాధించిపెట్టారు. 'నా మతం సైన్సు.. దానినే జీవితాంతం ఆరాధిస్తా..' అని చెప్పి తుదిశ్వాస వరకూ శాస్త్రాన్వేషణలోనే గడిపిన దార్శనికుడు.అతను 82 సంవత్సరాల వయస్సులో 21 నవంబర్ 1970న తెల్లవారుజామున సహజ కారణాలతో మరణించాడు.రామన్ పరిశోధన ఫలితాన్ని ధృవపరిచిన రోజును (ఫిబ్రవరి 28) జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రభుత్వం నిర్వహిస్తోంది.ప్రముఖ బెనారస్ హిందూ యూనివర్శిటీకి రామన్ శంకుస్థాపన చేశారు.1947లో సీవీ రామన్‌ను కేంద్ర ప్రభుత్వం మొదటి జాతీయ ప్రొఫెసర్‌గా నియమించింది.లెనిన్ శాంతి పురస్కారం, హ్యూగ్స్ పురస్కారం, ఫెలో ఆఫ్ ద రాయల్ సొసైటీ కూడా రామన్‌ను వరించాయి. నేటికి వైద్య రంగంలో మందుల విశ్లేషణకు రామన్ ఎఫెక్ట్‌నే వినియోగిస్తున్నారు.



అమీనా కలందర్
కవిరత్న, సీనియర్ జర్నలిస్ట్

# ధర్పల్లి బీసీ జేఏసీ రిలే నిరాహార దీక్ష

## - 42% రిజర్వేషన్ సాధించే ఉద్యమ పోరాటంలో పిడికిలి బిగించిన బీసీలు






ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రములోని గాంధి చౌక్ లో బీసి,ఎస్సీ, ఎస్టీ,కులాల రిలే నిరాహార దీక్ష ధర్పల్లి బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నిజామాబాద్ జిల్లా బీసీ జేఏసీ ఛైర్మెన్ లక్ష్మీ నారాయణ,వైస్ ఛైర్మెన్ బొబ్బిలి నర్సయ్య, అంబ దాస్, జేఏసీ సభ్యులు నాగరాజ్, కిషన్, గుట్ట గంగాధర్, ప్రమోద్, మురళి, హైమద్ సంగీభవం తెలపడానికి ధర్పల్లి రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ రిలే నిరాహార దీక్షలో నిజామాబాద్ జిల్లా బీసీ జేఏసీ ఛైర్మెన్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బీసీ లు సంగటితంగా కండి బీసీ ఉద్యమాన్ని గ్రామా స్థాయినుండి రాష్ట్ర వ్యాప్తంగా ముందుకు తీసుకువెళ్లాలని తెలంగాణ రాష్ట్ర సాధనలో రిలే నిరాహార దీక్ష నిర్వహించిన మొదటి మండలంగా ధర్పల్లి మండలాం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. అంతం కాదు ఆరంభం ధర్పల్లి గ్రామాన్ని స్ఫూర్తిగా తీసుకుని జిల్లాలోని వివిధ గ్రామాల బీసీ జేఏసీ లు రిలే నిరాహార దీక్షలు చేపట్టేలా బీసీ లు కార్యాచరణ తో వెళ్లాలని అన్నారు. మీరెంతో మీకంతే మేమెంతో మాకంత మీరు మాకిచ్చేది ఏందీ మాకు మేమే సాధించుకుంటామని అన్నారు. ధర్పల్లి మండల బి సి జేఏసీ కన్వీనర్ సంబేటి సుమన్ మాట్లాడుతూ ధర్పల్లి మండలంలో బీసీ జేఏసీ తరపున బీసీ 42 శాతం రిజర్వేషన్ల సాధన కేవలం స్థానిక ఎన్నికలలోనే కాకుండా చట్ట సభల్లో విద్యా, ఉద్యోగ, రాజకీయంగా రాజ్యాధికారం సాధించేవరకు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుత ఉద్యమాలు చేపట్టాలని అన్నారు. బీసీ 42% రిజర్వేషన్ సాధనలో బీసీ లు బీసీ జేఏసీ ఉద్యమాలకు ముందుండి బీసీ ల ఐక్యతను చూపెట్టి కేంద్ర రాష్ట్రాలు 42% రిజర్వేషన్ చట్టసభల్లో అమలు పరిచేలా కృషిచేయాలనీ అన్నారు. అదేవిధంగా ఏ ఉద్యమమైన ఒక్కరితో మొదలై మహా సముద్రంగా ప్రళయంల మారుతుందని అన్నారు. న్యాయభద్దమైన బీసీ రిజర్వేషన్ ల హక్కుల సాధనకై ఉద్యమ వీరులు గలం విప్పాలని పిలుపినిచ్చారు. అత్యధిక జనాభా కలిగిన బీసీలు అన్నీ రకాలుగా వెనుకబడి ఉన్నారని ఇకనైనా బానిస బ్రతుకులు మాని రాజ్యాధికారం కోసం ఎగబడాలని అన్నారు. వడ్డించే వాడు మన వాడైతే ఎక్కడ ఉన్న కడుపు నిండా భోజనం లభిస్తుందని అన్నారు. అనంతరం జేఏసీ కో కన్వీనర్ చెలిమేల నర్సయ్య, సిపిఎం ఎల్ న్యూడెమోక్రసి భీంగల్ ఏరియా ప్రధాన కార్యదర్శి బాలయ్య మాట్లాడుతూ బీసీ కులాలలో బడుగు బలహీన వర్గాలు వెనుకబడిన తరగతుల కుటుంబాలు తెలంగాణ రాష్ట్రంలో కోకోల్లలుగా ఉన్నాయని,ఆంధ్ర రాష్ట్రం నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో మలిదశ ఉద్యమాలు ఆనాడు చేపట్టి ,ఎందరో మహనీయుల బలిదానాల వల్ల ఆహుతి అయిన మహానుభావులలో అత్యధికంగా బీసీ కులాల వెనుకబడిన వర్గాల నుండి పోరాడి తెచ్చుకున్న తెలంగాణను ఇకనైనా తీర్చి దిద్దుకుందామనన్నారు. ఈ బానిస సంకేళ్ళ బ్రతుకులు అని, బిసి కులాల బడుగు బలహీన వర్గాలకు 42% శాతం రిజర్వేషన్ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చొరవచేసుకుని రానున్న స్థానిక ఎన్నికలలో అవకాశాలు కల్పిస్తే బీసీ,ఎస్సీ,ఎస్టి, కుల వర్గాలకు రాజకీయ రీత్యా ఉద్యోగాల రీత్యా అభివృద్ధి కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తోడ్పడాలని,రిలే నిరాహార దీక్ష చేపట్టామని అన్నారు. దీక్షలో భాగంగా ప్రభుత్వాలను వేడుకున్నారు. నిరాహార దీక్షలో ధర్పల్లి మండల కన్వీనర్ సంబేటి సుమన్,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గంగాధర్ సురేందర్,చెలిమెల నవీన్,శ్రీనివాస్ గౌడ్,కటికే శంఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా ట్రాక్టర్ నడిపిన యువకుడు అరెస్ట్

బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కేంద్రం,ప్రధాన కూడలి వద్ద వాహన తనిఖీల సమయంలో నిర్లక్ష్యంగా ట్రాక్టర్ నడిపిన యువకుడిని బోయినిపల్లి పోలీసులు పట్టుకున్నారు. గురువారం మధ్యాహ్నం జరిగిన ఈ ఘటనలో, స్వరాజ్ ట్రాక్టర్ (టీఎస్ 02 యుసి 9232/ టీఎస్ 02 యుసి 9233) అధిక వేగంతో, ప్రమాదకరంగా నడుస్తూ వస్తుండటాన్ని పోలీస్ స్టేషన్ సిబ్బంది గమనించారు. తక్షణమే ఆపి పోలీసులు విచారణ చేయగా డ్రైవర్‌గా ఉన్న వ్యక్తి బత్తిని సునీల్ (23), కొత్తపేట గ్రామమని గుర్తించారు. అతను ట్రాక్టర్‌ను ఇంత ప్రమాదకరంగా ఎందుకు నడుపుతున్నాడని ప్రశ్నించగా, స్పష్టమైన సమాధానం ఇవ్వలేకపోయినట్లు పోలీసులు తెలిపారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారే విధంగా అతని డ్రైవింగ్ ఉండటంతో, అతడిని స్టేషన్‌కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.



## బగలాముఖి శక్తి పీఠం అమ్మవారిని దర్శించుకున్న టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) నేడు శివ్వంపేట్ మండల కేంద్రంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ బగలాముఖి శక్తి పీఠం అమ్మవారిని దర్శించుకున్న టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి ఘన స్వాగతం పలికారు.అనంతరం భగలాముఖి అమ్మవారి యొక్క చరిత్ర, విశేషాలను ఉపసకులు తెలియజేశారు. ఆ తర్వాత అమ్మవారి పీఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,వేద మంత్రలతో ఆశీర్వదించి, తీర్ధ ప్రసాదాలు అందచేశారు. అమ్మవారి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, మన్నే శ్రీనివాస్, శివ గౌడ్, సుధీర్ కుమార్ గౌడ్, ఆంజనేయులు, లక్ష్మణ్, మహేష్, ఆంజనేయులు, నందకిశోర్ నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొనారు.

## రెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బాల దినోత్సవం ముఖ్య అతిథులుగా

### మాజీ ఉపసర్పంచ్ అశోక్ గౌడ్




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) నేడు నర్సాపూర్ మండల్ రెడ్డిపల్లి గ్రామంలో స్వతంత్ర పోరాట యోధుడు, దేశ తొలిప్రదాని పండిత్ శ్రీ. జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించిడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ అశోక్ గౌడ్ పాల్గొన్నారు సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు స్వీట్స్ బిస్కెట్స్ పంపిణీ చేసి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు.మన దేశ భవిష్యత్తు, మన ఆశలు, మన కలలు మీలోనే ఉన్నాయి.ఈ బాలల దినోత్సవం సందర్భంగా, ప్రతి చిన్నారి ఆరోగ్యంగా, ఆనందంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను.మీ కలలు ఎంత పెద్దవైనా, వాటిని సాధించడానికి మీ అడుగులు ధైర్యంగా వేయండి.ప్రతి చిన్నారి చదువు, భద్రత, స్వేచ్ఛమనందరి బాధ్యత.ప్రతి బాలుడు ఒక మహోన్నత వ్యక్తిత్వానికి ఆరంభంఈ నమ్మకంతో...మీ భవిష్యత్తు వెలుగులు నిండినదిగా ఉండాలి మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల సంఘం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్థవంతంగా అమలు చేయాలని, ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితా సమర్పించాలని తెలిపారు. 2011 ఎన్నికల జాబితా ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, 2024 ఎస్ ఈ ఈ ఈ పి సి సర్వే ప్రకారం వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీలు, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల నిర్వహణ కొరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. నిబంధనల ప్రకారం రిజర్వేషన్ల ప్రక్రియ చేపడతామని, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమయ్యే సిబ్బంది, ఎన్నికల సామాగ్రిని సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం జిల్లాలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అదనపు ఎస్పి మహేందర్ జెడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా రెవెన్యూ అధికారి భుజంగరావు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# “4”వేల కోట్లు రావు, “303”వేల కోట్లు నీవి కావు: తిలక్

**ఏడాదిన్నర నుంచి జరిగిన అభివృద్ధి పై శ్వేత పత్రం విడుదల చేయాలి:భాజపా సీనియర్ నేత వంశ తిలక్**

**కోర్టు కెళ్తేగాని రాష్ట్ర బకాయిలు రావు,”4”వేల కోట్లతో అభివృద్ధి అంటూ ప్రగల్భాలు**

**ఎలివేటెడ్ కారిడార్,”303కోట్ల ,62 లక్షలు మావే అనడం దౌర్భాగ్యం:వంశ తిలక్.**

**టిపిటీ కి దిక్కు లేదు.? మాటలు తూటాలు పేలుతున్నాయి**



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సిఎం,స్థానిక ఎమ్మెల్యే మాటల పై సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు వంశా తిలక్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గానికి 4 వేల కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీ గణేష్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని భాజాపా సీనియర్ నాయకుడు వంశాతిలక్ అన్నారు.కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని మతిభ్రమించే మాటలు మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని హితవు పలికారు.కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీ గణేష్ కంటోన్మెంట్ ప్రాంతానికి చేసిన అభివృద్ధి పై శ్వేత పత్రం విడుదల చేసి చిత్తశుద్ధి చాటుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తల పెట్టిన రాజీవ్ రహదారి, నాగపూర్ రహదారి పై నిర్మించే ఎలివేటెడ్ కారిడార్లు.రహదార్లు పై రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన భూములు ఉండడంతో వాటి నష్ట పరిహారం రక్షణ శాఖ ఖాతాలో జమ వేసిన విషయం విదితమే! ”303 కోట్ల,62 లక్షల రూపాయలు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఖాతాలో జమ కావడానికి కారణం రాష్ట్ర భాజపా నాయకులు,బోర్డు అధికారులు, నామినేటెడ్ సభ్యురాలు కృషి వల్లే సాధ్యమైంది. అలాగే కేంద్ర ప్రభుత్వం ద్వారా కంటోన్మెంట్ బోర్డుకు వచ్చిన 303 కోట్ల పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి కంటోన్మెంట్ బోర్డు కు చెందిన రక్షణ శాఖ భూముల అప్పగింత వలన వచ్చిన పరిహారం 303 కోట్ల,62 లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వ ఖాతాలో జమ కావలసి ఉన్న డబ్బును కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ చొరవతో కంటోన్మెంట్ అభివృద్ధికి కేటాయించే విధంగా కృషి చేశారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన టిపిటి బకాయిలను కూడా ఎమ్మెల్యే శ్రీ గణేష్ తీసుకురావడంలో విఫలమయ్యారని ఎద్దేవా చేశారు.గతంలో మాజీ బోర్డు సివిల్ మెంబర్ జన్యుల రామకృష్ణ తెలంగాణ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే గానీ ట్రాన్స్ఫర్ ప్రాపర్టీ ట్యాక్స్ విడుదల కాలేదు అన్న విషయాన్ని గుర్తు చేశారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలలో తనకు ద్వితీయ స్థానాన్ని కల్పించిన ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందిస్తూ,వారి పక్షాన నిలబడి పోరుబాట పట్టడానికి సైతం వెనుకాడను.అలాగే వారి సమస్యలు పరిష్కరించేందుకు ముందు వరుసలో ఉంటానని అన్నారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం మూలంగా నష్టపోతున్న వ్యాపార సముదాయాలకు చెందిన ప్రజలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం విషయంలో ప్రజలకు నష్టం కలగకుండా 100 మీటర్లకు తగ్గించాలని ఇప్పటికే అనేక మార్లు విన్నవించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. రహదారికి ఇరువైపులా ఉన్న వ్యాపారస్తులకు అండగా ఉంటానని చెబుతున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్ వారితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేయాలని హితవు పలికారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలలో కూడా అధికార పార్టీ ఏ రకంగా ఓట్లను కొల్లగొట్టిందో అదే తరహాలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్ట్ కింద దొభీ గట్ లో ప్రారంభమైన డిజిటల్ ఆరోగ్య కార్డు పథకం అటకెక్కిందని ఇప్పటికీ అమలుకు నోచుకోలేని దుస్థితి ఉన్నట్లు ఆయన గుర్తు చేశారు.దోబీ ఘాట్ లో క్రీడా ప్రాంగణాన్ని నిర్మిస్తామని హామీలు ఇచ్చి ఇప్పటివరకు ప్రారంభించిన పరిస్థితి లేదని ఆయన స్పష్టం చేశారు. కంటోన్మెంట్ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారానికి పొంతనే లేదని స్పష్టం చేశారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాటలు కట్టుపెట్టి,అభివృద్ధి పై ఫోకస్ చేస్తే బాగుంటుందని సూచించారు వంశా తిలక్.ఒక పక్క చిన్న చిన్న నిర్మాణాలు చేసుకోవడానికి ప్రజలు నానారకాలుగా నరకయాతన అనుభవిస్తున్నారు.వారి పక్షన త్వరలో సిఇవో ని కలిసి చర్చిస్తామన్నారు.

### మల్కాజిగిరి ఎంపీకి విజ్ఞప్తి..

కంటోన్మెంట్ నియోజకవర్గానికి సివిలియన్ నామినేటెడ్ సభ్యులుగా భాజపా నుండి అగ్రవర్ణాలకు చెందిన పలువురికి ఇప్పటి వరకు ప్రాధాన్యత ఇచ్చినట్లు గుర్తు చేశారు.కంటోన్మెంట్ ప్రాంత ప్రజలు,బలహీనవర్గాలు దళిత వర్గాల నుండి వస్తున్న అభ్యర్థన మేరకు త్వరలో ప్రకటించబోయే నామినేటెడ్ సభ్యుడిగా తన ప్రాతినిధ్యాన్ని పరిగణలోకి తీసుకోవాలని అధిష్టానానికి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ కు విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. ఉప ఎన్నికలలో ఓడిపోయినప్పటికీ ప్రతినిత్యం ప్రజలలో ఉంటూ వారికి సేవ చేస్తున్న తనకు నామినేటెడ్ సభ్యుడిగా అవకాశం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు.అధిష్టానం తన అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని అవకాశం ఇస్తే కంటోన్మెంట్ ను మరింత అభివృద్ధి దిశగా తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు భాజపా ఓటమి నేపథ్యంలో ఆయన కీలక వాఖ్యలు చేశారు.బీసీ అభ్యర్థిని బరిలోకి దించితే భాజపా పోటీలో ఉండేదని చెప్పుకొచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా 420 దొంగ హామీలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని అన్నారు. కంటోన్మెంట్లో కాషాయ జెండా ఎగరడం ఖాయమని రాబోయేది భాజాపా ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.

## విద్యుత్ వైర్లు తాకి ఒకరు మృతి






మేడ్చల్( ప్రశ్న న్యూస్) విద్యుత్ వైర్లు లారీకి తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం ఎల్లంపేట్ పురపాలక సంఘం పరిధిలోని ఓ పరిశ్రమ వద్ద విద్యుత్ తీగలు లారీకి తగిలింది.దీంతో డ్రైవర్ కరెంట్ షాక్ తో మృతి చెందాడు.మృతుడు హర్యానా కు చెందిన హకీమ్ (35) గా పోలీసులు గుర్తించారు. ఈ మేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఫోటో, వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తాటికొండ బాలరాజ్



మేడ్చల్( ప్రశ్న న్యూస్) ఫోటో వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తాటికొండ బాలరాజ్, ఉపాధ్యక్షులుగా మంచి నంద కిషోర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటో వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.

## జిల్లా బిజెపి ఉపాధ్యక్షులుగా వంగరి ఉదయ్ కుమార్



మేడ్చల్( ప్రశ్న న్యూస్) మేడ్చల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులుగా వంగరి ఉదయ్ కుమార్ రెండోసారి నియామకమయ్యారు. ఈ మేరకు ఆయనను మూడు చింతలపల్లి మున్సిపల్ బిజెపి అధ్యక్షులు నరేందర్ గౌడ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి రెండోసారి ఉపాధ్యక్షులుగా నియామకమైన వంగరి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ తాను రెండోసారి ఉపాధ్యాయులుగా నీ అమ్మకానికి సహకరించిన బిజెపి జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని బిజెపి నాయకులను కలుపుకొని పోయి పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తాను రెండవసారి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులుగా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఉదయ్ కుమార్ పేర్కొన్నారు.

## 5కే రన్ జయప్రదం చేయండి




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నేటి ఆధునిక కాలంలో ప్రజలకు వ్యాయామం, వాకింగ్, ఎక్ససైజ్ చాలా ముఖ్యమని అందుకోసం 5కే రన్ ఫర్ పీస్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా వైబ్ గ్రూప్ చైర్మన్ శ్రీధర్ యాలాల మాట్లాడుతూ కేవలం కాదు ఇది ఒక సామాజిక బాధ్యతతో



కూడిన అంశం అని ప్రపంచశాంతి అందరికీ ఆరోగ్యం సామాజిక బాధ్యతతో మెలగడం కోసం ఈ 5కే రన్ ఫర్ పీస్ ని కండక్ట్ చేస్తున్నామని తెలిపారు. ఇది మనుషులను కలుపుతూ సమాజంలో ఐక్యత మరియు సహోదరుతను బలపరిచే సామూహిక ఉద్యమమని ప్రతి అడుగు శాంతికే ప్రతి నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొనాల వారు ఇప్పటికే ఆన్లైన్ ద్వారా రిజిస్టర్ చేసుకున్నారని ఇంకా ఎవరైనా రిజిస్టర్ చేసుకోవాలనుకుంటే 7207827160, 9032891166 నంబర్లకి కాల్ చేసి రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి జస్టిస్ బి విజయసేన్ రెడ్డి, జస్టిస్ నందా, రిటైర్డ్ జస్టిస్ ఈశ్వరయ్య, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, ప్రముఖ యోగా గురువు బి నాగరాజ్, ప్రముఖ మోడల్ మీను సింగ్, ప్రముఖ ఫ్యాషన్ గురు వంశీ పల్లె ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రియా ఈవెంట్ సీఈవో ప్రియ, వైబ్ గ్రూప్ చైర్మన్ శ్రీధర్ యాలాల, సీనియర్ అడ్వకేట్ సత్యనారాయణ, వంశీ హోలిస్టిక్ ఎండి వంశీకృష్ణ, ఫ్యాషన్ గురు వంశీ పల్లె, ప్రముఖ మోడల్ సోషల్ వర్కర్ మీను సింగ్, నినాదం ఎడిటర్ బిజిగిరి శ్రీనివాస్, స్పోర్ట్స్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ రాజేష్ , క్యూఆర్ న్యూట్రిషన్, అక్షయ కల్ప ఆర్గానిక్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బల్దియా పరిధిలో ప్రతి వీధి దీపం వెలగాల్సిందే

### అధికారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అదేశాలు




పటాన్ చెరు (ప్రశ్న న్యూస్) జిహెచ్ఎంసి పరిధిలోని పటాన్చెరు, రామచంద్రపురం, భారతి నగర్ డివిజన్ల పరిధిలో గల ప్రతి వీధి దీపం వెలగాల్సిందేనని.. క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం పటాన్చెరులోని క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి విద్యుత్ విభాగం అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బల్దియా పరిధిలోని మూడు డివిజన్ల పరిధిలో విద్యుత్ స్తంభాలు, లైట్ల పనితీరుపై ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో సమీక్షించాలని సూచించారు. కాలనీలలో వీధి దీపాలు వెలగకపోవడం మూలంగా అసాంఘిక కార్యక్రమాలు పెరిగిపోతాయని అన్నారు. శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్ స్తంభాల స్థానంలో నూతన స్తంభాలను బిగించాలని ఆదేశించారు. వీధి దీపాల అంశంలో ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యుత్ విభాగం డిఈ లక్ష్మీ ప్రియ, ఏఈ లికిత, తదితరులు పాల్గొన్నారు.



# కథ చెబుతానని ముద్దు పెట్టుకున్నాడు

నాగిని సీరియల్‌తో భాషతో సంబంధం లేకుండా తెలుగు ప్రేక్షకుల్లో కూడా ఫుల్ క్రేజ్ తెచ్చుకుంది నటి మౌనీ రాయ్. ఇప్పుడు వెండితెరపై కూడా మెరుస్తూ మెప్పిస్తుంది.ఇదిలా ఉంటే.. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ బ్యూటీ తనకు ఎదురైన ఓ దారుణ అనుభవాన్ని పంచుకుంది. 'నాకు 21 ఏళ్ల వయసు ఉన్నప్పుడు సినిమా ఆఫర్ల కోసం ముంబైకి వెళ్లాను. అక్కడ ఓ డైరెక్టర్ నాకు కథ చెబుతానని పిలిచి బలవంతంగా ముద్దు పెట్టుకున్నాడు. ఆ సంఘటన నన్ను చాలా కాలం వెంటాడింది. అలా ఎన్నో కష్టాలు, ఒత్తిడి, ట్రోలింగ్స్ ఎదుర్కొని ఈ రోజు ఈ స్టేజ్‌లో నిలబడ్డాను' అని తెలిపింది. అయితే ఆ డైరెక్టర్ పేరు మాత్రం ప్రస్తావించలేదు. కాగా.. మౌనీ రాయ్ బాలీవుడ్‌లో ప్రసిద్ధ నటిగా గుర్తింపు తెచ్చుకుంది. అలాగే కెజిఎఫ్ సినిమాలోని ఒక పాటతో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచిన ఈ బ్యూటీ.. సినిమాలు, సీరియల్స్, స్పెషల్ సాంగ్స్‌తో పాటు ఫ్యాషన్ ఐకాన్‌గా కూడా సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ సంపాదించింది.

# హిట్టు 'భాగ్యం' ఇవ్వాల్సింది ఆంధ్రకింగే



హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేకు అవకాశాలకు లోటు లేదు. ఆఫర్లు వస్తున్నాయి. ఏ ముహూర్తంలో దర్శకుడు హరీష్ శంకర్ మిస్టర్ బచ్చన్ ఛాన్స్ ఇచ్చాడో కానీ అది డిజాస్టర్ అయినా సరే అమ్మడికి మాత్రం దశ తిరిగింది. పెద్ద బ్యానర్లు, స్టార్ హీరోలు తనవైపు చూడటం మొదలుపెట్టారు. అందులో భాగంగానే విజయ్ దేవరకొండ కింగ్డమ్ దొరికింది. భారీ బడ్జెట్ తో సితార సంస్థ నిర్మించిన ఈ సినిమా ప్రేక్షకుల అంచనాలు అందుకోలేదు. ఫ్లాప్ ముద్ర పడింది. తాజాగా విడుదలైన దుల్కర్ సల్మాన్ కాంత సైతం టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఎదురీదుతోంది. తమిళంలో ఓకే అనిపించుకున్నా తెలుగులో మాత్రం నిరాశపరిచింది. ఇప్పుడు ఇదే నెలలో రామ్ తో కలిసి ఆంధ్ర కింగ్ తాలూకాలో భాగ్యశ్రీ బోర్సే మరోసారి ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ట్రైలర్ చూస్తే నమ్మకం పెట్టుకోవచ్చు అనేలాగే ఉంది. రామ్, ఉపేంద్రల మధ్య ఫ్యాన్ హీరో ఎమోషన్ తీసుకున్న దర్శకుడు మహేష్ బాబు ఏదో కొత్త ప్రయత్నమైతే చేశాడు. సంగీత దర్శకులు వివేక్ మెర్విన్ పాటలు మెల్లగా చొచ్చుకుపోతున్నాయి. చాలా గ్యాప్ తర్వాత రామ్ ఎనర్జీ పూర్తి స్థాయిలో తెరమీద కనిపిస్తోందని ఫ్యాన్స్ హ్యాపీగా ఫీలవుతున్నారు. కథ పరంగా ఆంధ్రకింగ్ ఉపేంద్ర అయినప్పటికీ తాలూకా అనే పదం రామ్ ని ఉద్దేశించిందే. తన పాత్రే హైలైట్ గా ఉంటుందని చెబుతున్నారు. ఇక భాగ్యశ్రీ బోర్సేకు తగిన ప్రాధాన్యం దక్కిందని, రామ్ పోషించిన సాగర్ పాత్రకు ఆమెకు మధ్య పెట్టిన లవ్ స్టోరీ కథలో కీలక భాగం పోషిస్తుందట. దీని సక్సెస్ మీద చాలా నమ్మకం పెట్టుకున్న భాగ్యశ్రీకి కాంత ఫలితం నిరాశపరిచిన మాట వాస్తవం. కాకపోతే అందులో ఫస్ట్ హాఫ్ కే హత్యకు గురయ్యే క్యారెక్టర్ అయినప్పటికీ ఉన్నంతలో బెస్ట్ పెర్ఫార్మన్స్ ఇవ్వడానికి దర్శకుడు సెల్వమణి సెల్వరాజ్ అవకాశం కలిగించాడు. కర్నూలులో జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో రామ్ మాట్లాడుతూ అందం అభినయం రెండూ ఉన్న నటిగా తన గురించి ఓ రేంజ్ లో ఎలివేషన్లు ఇచ్చాడు. మరి హిట్టు భాగ్యం ఆంధ్రకింగ్ కలిగిస్తాడో లేదో చూడాలి.

# అది నా నంబరు కాదు



ఇటీవలే వాట్సప్‌లో తన పేరు, ఫొటో వినియోగిస్తూ ఓ వ్యక్తి ఫొటోగ్రాఫర్లను మోసం చేస్తున్నాడని.. అలాంటి ఫేక్ అకౌంట్‌ల నుంచి జాగ్రత్తగా ఉండాలంటూ నటి అదితిరావు హైదరి విజ్ఞప్తి చేశారు. తాజాగా మరో నటి శ్రియ శరణ్ కూడా ఈ నకిలీ వాట్సప్ బారినపడ్డారు. ఆమె ఈ విషయాన్ని ఇన్‌స్టాలో ఓ పోస్ట్ ద్వారా తెలిపారు. ఈ పోస్ట్‌కి "ఈ వ్యక్తి ఎవరో నాకు తెలియదు. దయచేసి ఇలాంటి వారితో చాట్ చేసి మీ విలువైన సమయాన్ని వృథా చేసుకోకండి. ఇలా జరగడం నాకు బాధగా ఉంది. ఇది నేను కాదు.. ఈ నంబర్ నాది కాదు. దురదృష్టం ఏంటంటే.. ఈ వ్యక్తి నా సన్నిహితులతో సహా నేను అభిమానిస్తూ కలిసి వర్క్ చేయాలనుకునే వారికి కూడా మెసేజ్‌లు చేస్తున్నాడు. చాలా వింతగా అనిపిస్తుంది. ఇలా చేయడానికి మీ సమయాన్ని ఎందుకు వృథా చేసుకుంటున్నారు?" అంటూ శ్రియ అందరూ అప్రమత్తంగా ఉండాలనే వ్యాఖ్యల్ని జోడించారు.



# ఇదంతా నా అదృష్టం..

## భీమ్స్ సిసిరోలియో కామెంట్స్

హీరో అల్లరి నరేష్ అప్ కమింగ్ థ్రిల్లర్ '12ఏ రైల్వే కాలనీ' ఎక్సైటింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. నూతన దర్శకుడు నాని కాసరగడ్డ దర్శకత్వంలో, శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి నిర్మించారు. కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటిస్తున్నారు. నవంబర్ 21న ఈ సినిమా విడుదల కానున్న సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సిసిరోలియో తాజాగా మీడియాతో ముచ్చటించారు. '12ఏ రైల్వే కాలనీ' లాంటి థ్రిల్లర్ సినిమాకి మ్యూజిక్ చేస్తున్నా కదా నాకే కొత్తగా ఉంది. నేనే మ్యూజిక్ చేశానా అనిపించింది. ఇప్పటివరకు నేను చేసిన సినిమాల్లో ఇది డిఫరెంట్ జోనర్. కొత్తగా పరిచయం అయిన వ్యక్తులతో కొత్తగా ప్రయాణం చేసిన అనుభూతి కలిగింది. నన్ను ఈ జోనర్‌లో ఉండే మూవీస్‌కి ఈ సినిమా తీసుకెళ్తుందని గట్టిగా నమ్ముతున్నాను. నిన్ననే డిటిఎస్ లో సినిమా చూసుకున్నాను. బలే ఎక్సైటింగ్ గా ఉంది. నెక్స్ట్ ఏం జరగబోతుందనే ఎక్సైట్‌మెంట్ క్రియేట్ చేసింది. ఇందులో రెండు మెలోడీ సాంగ్స్ ఉన్నాయి.

ఆ రెండు పాటలు కూడా కథ నుంచే పుడతాయి. నేను చేసిన బలగం, మాస్ జాతర, ధమాకా, మ్యాడ్, టిల్లు స్క్వేర్, సంక్రాంతికి వస్తున్నాం.. ఇవన్నీ ఒకటి గ్రామీణ నేపథ్యం, మాస్, యూత్ ఫుల్, ఫ్యామిలీ ఇలా డిఫరెంట్ జోనర్ సినిమాలు చేసే అవకాశం నాకు దొరికింది. ఇన్ని వేరియేషన్స్ ఉన్న సినిమాలు ఒకేసారి రావడం నా అదృష్టం. ఇందులో రైల్వే కాలనీ ఇంకా స్పెషల్. సినిమా విషయంలో చాలా సంతృప్తిగా ఉన్నాను' అని తెలిపారు.

# 'పాంచ్ మినార్'పై

## హైప్ పెంచేస్తున్న హీరో కామెంట్స్



రామ్ కడుముల దర్శకత్వంలో రాబోతున్న లేటెస్ట్ క్రైమ్ కామెడీ ఎంటర్‌టైన్మెంట్ చిత్రం 'పాంచ్ మినార్'. రాజ్ తరుణ్, రాశి సింగ్ జంటగా నటిస్తున్న ఈ మూవీని గోవింద రాజు ప్రజెంట్ చేస్తుండగా కనెక్ట్ మూవీస్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై మాధవి, ఎంఎస్ఎం రెడ్డి నిర్మిస్తున్నారు.ఇందులో నుంచి ఇప్పటికే రిలీజైన సాంగ్స్, టీజర్, ట్రైలర్‌కి మంచి రెస్పాన్స్ రాగా.. పాజిటివ్ అంచనాల మధ్య ఈ మూవీ నవంబర్ 21న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో రాజ్ తరుణ్ మీడియాతో ముచ్చటిస్తూ సినిమా విశేషాలు పంచుకున్నారు. 'సినిమాని ఈ ఏడాదిలోనే మొదలుపెట్టాం. ఇది ప్రాపర్ క్రైమ్ కామెడీ. కథ నుంచి బయటికి వెళ్లకుండా జానర్‌కి తగ్గట్టు ప్రతి సీన్‌లోనూ మంచి ఫన్ ఉంటుంది. స్క్రీన్ ప్లే చాలా ప్రత్యేకంగా ఉంటుంది. నాకు కథ వినగానే చాలా నచ్చింది. నిర్మాతలు సినిమాకి కావలసిన ప్రతిదీ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సమకూర్చారు. మేము అనుకున్న దాని కంటే చాలా బెటర్‌గా వచ్చింది. పాంచ్ మినార్ ఈ సినిమాలో ఒక కీలక మలుపులో వినిపించే పదం. దాంతో కథ ఇంకో మలుపు తిరుగుతుంది. వినడానికి చాలా క్యాచిగా ఉండే పదం కావడంతో అదే టైటిల్‌గా పెట్టాం. ఉద్యోగం సంపాదించే క్రమంలో ఈజీగా డబ్బులు సంపాదించాలనుకునే ఓ కుర్రాడు ఎలాంటి పరిస్థితుల్లో ఇరుక్కున్నాడు అనేది కథ. ఈ సినిమాలో నా క్యారెక్టర్ ఎంత నలిగిపోతుందంటే చూసే వాళ్ళకి అంత నవ్వొస్తుంది. ఇది కంప్లీట్‌గా ఫిక్షనల్ స్టోరీ. ఇప్పటివరకు నేను చేసిన సినిమాల ప్రతి కథలో ఒక కొత్తదనం ఉంటుంది. ఏదో కొత్త పాయింట్ చెప్పారు అనే ఫీలింగ్ క్రియేట్ చేస్తుంది. ఈ సినిమాల్లో కూడా అలాంటి ఒక కొత్తదనం ఉంది.

# కొత్త మూవీ ప్రకటించిన కళ్యాణి ప్రియదర్శన్

'లోకా చాప్టర్ 1: చంద్ర'తో ఒక్కసారిగా ఫుల్ క్రేజ్ పెంచేసుకున్న హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శన్.. ప్రజెంట్ బ్యాక్ టు బ్యాక్ మూవీస్ అనౌన్స్ చేస్తూ ఫుల్ బిజీగా మారిపోయింది. ఈ క్రమంలోనే తాజాగా మరో కొత్త ప్రాజెక్టును ప్రకటించింది. మాయ, మానగరం, మాన్స్టర్, తానక్కరన్, ఇరుగపాత్రు, బ్లాక్ వంటి వరుసగా ఆరు విజయవంతమైన చిత్రాల తర్వాత పొటెన్షియల్ స్టూడియోస్ తమ ప్రొడక్షన్ నెంబర్ 7ను గ్రాండ్‌గా లాంచ్ చేసింది. ఈ చిత్రంలో కళ్యాణి ప్రియదర్శన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. నాన్ మహాన్ అల్లా ఫేమ్ దేవదర్శిని, వినోద్ కిషన్ కీలక పాత్రలు పోషించనున్నారు. నూతన దర్శకుడు ధీరవియం ఎస్ఎన్‌దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌కి జస్టిన్ ప్రభాకరన్ సంగీతం సమకూర్చారు. పొటెన్షియల్ స్టూడియోస్ బ్యానర్‌పై ఎస్ఆర్ ప్రకాష్ బాబు, ఎస్.ఆర్. ప్రభు, పి. గోపీనాథ్, తంగప్రభహరన్ ఆర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం షూటింగ్ చెన్నైలో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. దీనికి సంబంధించిన మరిన్ని అప్‌డేట్‌లు త్వరలో అనౌన్స్ చేయనున్నారు మేకర్స్.




# మంచి ఆర్టిస్టు రిటైర్ అవుతున్నారు

క్యారెక్టర్ ఆర్టిస్టు తులసి గారు డిసెంబర్ 31 తర్వాత సినిమాలకు స్వస్తి చెబుతానని, ఇకపై నటించబోనని, సాయిబాబా సేవలో కాలం గడుపుతానని ప్రకటించడం ఇండస్ట్రీ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. అసలే ఇప్పుడు నటీమణుల కొరత తీవ్రంగా ఉంది. యాక్టింగ్ చేయడం, చేయకపోవడం ఆవిడ వ్యక్తిగత నిర్ణయమే అయినప్పటికీ మరికొంత కాలం కొనసాగి ఉండాలని మూవీ లవర్స్ అభిప్రాయపడుతున్నారు. ఇటీవలే విడుదలైన లవ్ ఓటీపీ, కృష్ణలీలలో తులసి నటించారు. ఈవిడ గురించి ఎందుకు ప్రత్యేకంగా చెప్పాల్సి వచ్చిందో తెలియాలంటే తులసి నేపథ్యం అర్థం చేసుకోవాలి.మూడు నెలల వయసప్పుడే 1967లో జీవన తరంగాలులో తులసి మొదటిసారి కనిపించారు. తరువాత ఆరేళ్ళ వయసొచ్చాక తమిళ సినిమా అరంగేట్రంతో చైల్డ్ ఆర్టిస్ట్ గా ఎంట్రీ ఇచ్చారు. చిల్లరకొట్టు చిట్టెమ్మతో తొలి అడుగు పడగా కె విశ్వనాథ్ వరసగా ఇచ్చిన రెండు అవకాశాలు సీతామాలక్ష్మి, శంకరాభరణం బాలనటిగా ఆమె కెరీర్ ని గొప్ప మలుపు తిప్పాయి. అక్కడి నుంచి చాలా హిట్ మూవీస్ చేశారు,. కోతల రాయుడు, న్యాయం కావాలి, ముద్దమందారం, రామదండు, త్రిశూలం, శుభలేఖ వగైరాలు మంచి పేరు తీసుకొచ్చాయి. చంద్రమోహన్ కాంబినేషన్ లో హీరోయిన్ గా నటించిన ముచ్చటగా ముగ్గురు లాంటి సక్సెస్ లు ఆ టైంలోనే దక్కాయి. తెలుగు, తమిళ, మలయాళం, కన్నడ కలిపి సుమారు మూడు వందలకు పైగా సినిమాలు చేసిన తులసి హీరో హీరోయిన్ల తల్లిగా వదినగా చాలా పాత్రలు చేసి ఇప్పటి ఆడియన్స్ కి దగ్గరయ్యారు తులసి భర్త కన్నడ దర్శకుడు శివమణి.



# 'రాజు వెడ్స్ రాంబాయి' మూవీ బంపర్ ఆఫర్..

అఖిల్ రాజ్, తేజస్వి రావు జంటగా నటించిన లేటెస్ట్ మూవీ రాజు వెడ్స్ రాంబాయి. ఓ పల్లెటూరిలో జరిగిన రియల్ లవ్ స్టోరీని దర్శకుడు సాయిల్ కంపాటి చాలా గ్రాండ్ గా తెరకెక్కించారు. డాక్టర్ నాగేశ్వరరావు పూజారి సమర్పణలో వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మాణంలో ఈ సినిమా వస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన అప్డేట్స్ మంచి హైప్ తీసుకువచ్చాయి. ఇక నవంబర్ 21వ తేదీన ఈ మూవీ రిలీజ్ కానుంది. ఇలాంటి నేపథ్యంలో ప్రముఖ ఓటీటీ సంస్థ ఈటీవీ విన్ కీలక ప్రకటన చేసింది. తమ సంస్థలో వస్తున్న రాజు వెడ్స్ రాంబాయి సినిమా టికెట్ ధరను రూ.99 గా నిర్ణయించింది. సింగిల్ స్క్రీన్ థియేటర్స్ లో ఈ ధర అందుబాటులోకి వస్తుందని స్పష్టం చేసింది. మల్టీప్లెక్స్ థియేటర్స్ లో రూ.105 గా టికెట్ ధర నిర్ణయించినట్లు ఈటీవీ విన్ బిజినెస్ హెడ్ సాయికృష్ణ వెల్లడించారు. హైదరాబాద్ లో తాజాగా రాజు వెడ్స్ రాంబాయి సినిమాకు సంబంధించిన ఓ ఈవెంట్ జరిగింది. ఈ సందర్భంగా ఈ విషయాన్ని అధికారికంగా సాయికృష్ణ ప్రకటన చేశారు. పైరసీని అరికట్టేందుకు మొదటి నుంచి ఈటీవీ విన్ పోరాటం చేస్తోందని తెలిపారు. అందుకే జనాలందరూ పైరసీ మానేసి, థియేటర్ కు వెళ్లేందుకు సినిమా టికెట్ల ధరలు తగ్గించినట్లు స్పష్టం చేశారు.



## రైతులకు అండగా నిలుస్తున్న సహకార సంఘాలు

**- వేములవాడలో వరి కొనుగోలు వేగవంతం**

**- వేములవాడ ప్యాక్స్ ఛైర్మన్ : ఏనుగు తిరుపతి రెడ్డి**



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు అండగా నిలుస్తున్నాయని ప్యాక్స్ ఛైర్మన్,కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతి రెడ్డి తెలిపారు. ఖరీఫ్ వరి కొనుగోలు కోసం 10 కేంద్రాలు ఏర్పాటు చేసి,బుధవారం వరకు మొత్తం 68,924.40 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేశామని విలేకరుల సమావేశంలో తెలిపారు.వేములవాడ,శాత్రాజుపల్లి, వట్టెంల,బొల్లారం,చెక్కపెల్లి, హన్మాజీపేట,లింగంపల్లి, మల్లారం,మర్రిపల్లి, నూకలమర్రి కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు.రైతుల పక్షాన ఎల్లప్పుడూ నిలబడుతూ సహకార సంఘాలు పనిచేస్తాయని స్పష్టం చేశారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో

## నేడే చెకుముకి టాలెంట్ టెస్ట్

**- చెకుముకి టెస్టు విద్యార్థుల్లో సృజనాత్మకత,శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుంది**

**- జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధానకార్యదర్శి : పారం లక్ష్మీ నారాయణ**



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నవంబర్ 21వ తేదీ (నేడు శుక్రవారం) రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 13 మండలాల్లో చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు జరగనున్నాయని జిల్లా ప్రధాన కార్యదర్శి పారం లక్ష్మి నారాయణ తెలిపారు. వేములవాడలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 7న పాఠశాల స్థాయిలో ఎంపికైన 8వ,9వ, 10వ తరగతుల విద్యార్థులు మండల స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. మండల కన్వీనర్లు, కో-కన్వీనర్లు ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తారని తెలిపారు.జన విజ్ఞాన వేదిక గత 36 ఏళ్లుగా పర్యావరణ పరిరక్షణ,మూఢనమ్మకాల నిర్మూలన,సహజ పానీయాల ప్రోత్సాహం వంటి అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తుందని,చెకుముకి టెస్ట్ విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీరాముల నరేందర్, జింక శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నాసా ప్రాజెక్టుల్లో ప్రతిభ కనబరిచిన

## రామంతాపూర్ శ్రీచైతన్య విద్యార్థులు



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** రామంతాపూర్ శ్రీ చైతన్య పాఠశాలలో నాసా నిర్వహించే ప్రాజెక్టు పోటీలలో ప్రతిభ గనబరిచిన విద్యార్థులకు ఏ.జి.యం. మొఘుల్ నూర్ మహమ్మద్ అలీ కిట్లు అందజేస్తూ అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి నాసా ప్రాజెక్టులలో పాల్గొనడం వల్ల విద్యార్థులకు విజ్ఞానం ప్రపంచ స్థాయి గుర్తింపు పొందవచ్చని, ప్రయోగాలు, పరిశోధనలు చేయడం వంటి నైపుణ్యాలు విద్యార్థులలో అభివృద్ధి చెందుతుందని అన్నారు.ముఖ్య అతిథి ప్రిన్సిపల్ సైంటిస్ట్ సైంటిస్ట్ యం.శ్రీలత నాసా కిట్స్ ను అందజేస్తు భవిష్యత్తులో ఇంజనీరింగ్, స్పేస్, సైన్స్, సాఫ్ట్ వేర్, రీసెర్స్ వంటి రంగాల్లో కేరీర్ కి ఇది మంచి పునాది అవుతుందని చెబుతూ, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే పెద్ద ప్రాజెక్టుల్లో భాగమవడం వల్ల విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం పెరుగుతుందని, పెద్ద లక్ష్యాలను పెట్టుకోవడానికి ప్రేరణ లభిస్తుందని అన్నారు.వైస్ ప్రిన్సిపల్ శ్రీకీర్తి కోన మాట్లాడుతూ స్పేస్కు సంబంధించిన రియల్ టైమ్ సమస్యలను అర్థం చేసుకొని వాటికి పరిష్కారాలు కనుగొనే సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. పాఠశాల డీన్ నాగరాజు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇదే ఆసక్తి తో తరువాత అంతరిక్ష పరిశోధనలకు, నూతన ఆవిష్కరణలకు మార్గం సుగమం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా జోన్ ఆర్.ఐ. మల్లి ఖార్జున నాయుడు, జోన్ కో-ఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్, ఐ.పి.యల్, సి బ్యాచ్ ఇంచార్జులు వెంకటేష్ గుప్తా, అరుణ్ కుమార్, నాసాఇంచార్జులు రమా శ్రీనివాస్, ఉపేందర్ చారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రేమ్ నగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

## అమావాస్య అన్న ప్రసాద వితరణ



**అంబర్ పేట్ (ప్రశ్న న్యూస్)** అంబర్ పేట్ డివిజన్ ప్రేమ్ నగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కమిటీ చైర్మన్ జిల్లా హరిబాబు గుప్త మాట్లాడుతూ ప్రేమనగర్ ఆర్య సంఘం ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజున అన్నప్ర సాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని ఈ సందర్భంగా అన్నారు. ఈ అమావాస్య అన్న ప్రసాద వితరణ చేయించినవారు జూలూరి తిరుపతి గుప్త రజిని, గుద్దేటి శరణయ్య గుప్తా హైమావతి, చికోటి అంజయ్య గుప్తా అనసూయ,ఆరూరు రాజేందర్ ప్రసాద్ గుప్తా భవాని , ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జిల్లా రవీందర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి అంజయ్య,కోశాధికారి ఆకుల రమేష్ గుప్తా, కోచ్ చైర్మన్ నేటి శ్రీనివాస్ గుద్దేటి శరణయ్య, బొడ్డు వెంకటేష్, మహంకాళి సత్యనారాయణ గుప్తా ఓరుగంటి అంజయ్య గుప్తా, కొండూరు ప్రభాకర్, మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## లారీలో చెలరేగిన మంటలు.. బూడిదైన కేబుల్స్

నారాయణఖేడ్, : కోహీర్: కోహీర్ కవేలి వద్ద లారీలో మంటలు చెలరేగాయి. వివరాల్లోకి వెళ్తే.. ఫైబర్ కేబుల్ లోడుతో మహారాష్ట్ర నుంచి హైదరాబాద్ వెళ్తుండగా లారీలో ఒక్కసారిగా పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో కేబుళ్లు కాలి బూడిదయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకొని మంటలు అదుపు చేశారు.

## చలి ఫుల్లుగా.. మీటర్లు మెల్లగా..

జహీరాబాద్, : ఇటీవలి వరకు గిర్రున తిరిగిన ఫ్యాన్లు కదలడమే మానేశాయి. ఏసీలు ఎప్పుడో బందయ్యాయి. తెల్లవారగానే గ్రామీణులు ఎక్కడికక్కడ చలిమంటలు కాచుకుంటూ కన్పిస్తున్నారు. ఉమ్మడి మెదక్, వికారాబాద్ జిల్లాల్లో రోజురోజుకి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ముఖ్యంగా సంగారెడ్డి జిల్లా కోహీర్, వికారాబాద్ జిల్లాలోని సంగారెడ్డి జిల్లా సరిహద్దు ప్రాంతాలైన మోమిన్‌పేట, మర్పల్లి, మెదక్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో అతి తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాయంత్రం కాగానే వీధులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. రాత్రుళ్లు జనాలు దుప్పట్లలో దూరిపోతున్నారు.

## కొంకల గ్రామంలో పశువులకు గాలి కుంటు నివారణ టీకాలు

ఆలంపూర్, : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం కొంకల గ్రామంలో గురువారం పశువులకు గాలి కుంటు రోగ నివారణ టీకాలు వేశారు. మండల పశు వైద్యురాలు డాక్టర్ స్వరూప రాణి మాట్లాడుతూ, పశువుల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, రైతులు ఆర్థికంగా మెరుగుపడాలని ఉచితంగా వ్యాధుల నివారణకు టీకాలు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారి వర ప్రసాద్, ఎల్ఎస్ఏ లతీఫ్, ఆఫీస్ సహాయ సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం 126 పశువులకు టీకాలు వేశారు.

## పడిపోయిన ధరలు

దేవరకద్ర, : దేవరకద్ర మార్కెట్ కు కొత్త ఉల్లి రాకతో ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతుల ఉల్లిని వ్యాపారులు వేలం వేయగా, ఈ ఏడాది ఇప్పటివరకు నమోదు కాని అత్యల్ప ధరలు నమోదయ్యాయి. క్వింటాల్ ఉల్లి గరిష్టంగా రూ. 700, కనిష్టంగా రూ. 600 పలికింది. 50 కేజీల బస్తా రూ. 350 నుంచి రూ. 300 వరకు అమ్మకాలు జరిగాయి. ధరలు తగ్గడంతో రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు.

## అధికారులకు అదనపు కలెక్టర్ కీలక ఆదేశాలు

గద్వాల, : జిల్లాలోని పలు మండలాల్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన సర్వే ఇంకా పూర్తి కాలేదని వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ యాదయ్య అధికారులను ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి మున్సిపాలిటీలు, మండల కేంద్రాల్లో గ్రౌండింగ్ చాలా నెమ్మదిగా సాగుతోందని వేగవంతం చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఉపాధి హామీ కింద మంజూరైన అంగన్వాడీ, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలన్నారు.

## మున్సిపల్ ఉద్యోగుల సంక్షేమానికి కృషి

మక్తల్, : మున్సిపల్ ఉద్యోగుల సెంట్రల్ ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అజీమ్, మున్సిపల్ సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. నారాయణపేట మున్సిపల్ కార్యాలయంలో ఫోరం సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించి, ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నర్సయ్య, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ట్యాంకర్‌ను ఢీకొట్టిన జగన్ ట్రావెల్స్ బస్సు

జడ్చర్ల, : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ముందు వెళున్న ట్యాంకర్‌ను జగన్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. బస్సు బెంగళూరు నుంచి హైదరాబాద్ వెళుండగా నాచారం వంతెన వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. బస్సు ఢీకొట్టడంతో ట్యాంకర్ నుంచి హైడ్రో క్లోరిక్ యాసిడ్ లీక్ అయింది. దాన్ని అదుపు చేసేందుకు యత్నిస్తున్నారు. బస్సులో ఉన్నవారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఈ ఘటనతో కాసేపు ట్రాఫిక్ స్తంభించింది.

## ముఖ గుర్తింపు హాజరుపై నిఘా

అచ్చంపేట,: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల గైర్హాజరుకు చెక్ పెట్టేందుకు ఈ ఏడాది ఆగస్టు 1 నుంచి పాఠశాల విద్యాశాఖ ముఖ గుర్తింపు హాజరు (ఎఫ్ఆర్ఎస్)ను అమలులోకి తెచ్చింది. ఉపాధ్యాయుల హాజరు గణనీయంగా మెరుగు పడినప్పటికీ కొందరు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఎఫ్ఆర్ఎస్ నమోదుపై ప్రత్యేక నిఘా పెట్టి ఉదయం, సాయంత్రం హాజరును పరిశీలిస్తున్నారు. ఇన్‌టైం, ఔట్‌టైం హాజరును యాప్‌లో నమోదు చేసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. హాజరు నమోదులో నిర్లక్ష్యం వహిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి విద్యాశాఖ అధికారులు ఇప్పటికే శ్రీముఖాలు జారీ చేశారు.

## వయ్య నరసయ్య మృతి బాధాకరం



తుంగతుర్తి, : సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం రావులపల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన వయ్య నర్సయ్యను గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పరామర్శించారు. ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న కూడా పాల్గొన్నారు.

## సీఐటీయూ జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరణ

కోదాడ, : కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట్ నారాయణ అన్నారు. గురువారం కోదాడ కూరగాయల మార్కెట్ లో హమాలీ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సంక్షేమం కోసం సంఘం బలోపేతం కావాలని ఆయన సూచించారు. అనంతరం నవంబర్ 25న సూర్యాపేటలో జరిగే సీఐటీయూ జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ముత్యాలు, ఏసోబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పట్టపగలే రెచ్చిపోయిన దొంగ.. స్థానికుల దేహశుద్ధి

ఆలేరు, : యాదాద్రి జిల్లా ఆలేరు బస్టాండ్ లో పార్కింగ్ చేసిన కారును దొంగిలించే ప్రయత్నం చేసిన దొంగను స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేశారు. సిద్ది మల్లయ్య అనే వ్యక్తి తన కారును బస్టాండ్ వద్ద పార్కింగ్ చేసి వెళ్లగా, ఇదే అదునుగా భావించిన దొంగ కారును దొంగిలించేందుకు ప్రయత్నించాడు. స్థానికులు అప్రమత్తమై దొంగను అడ్డుకుని దేహశుద్ధి చేశారు.

## సూర్యాపేట జిల్లాలో తీవ్ర విషాద ఘటన

సూర్యాపేట, : కోదాడ పట్టణం గాంధీనగర్ కు చెందిన కర్ల రాజేష్ అనారోగ్యంతో చిన్న వయసులోనే మరణించడం వారి కుటుంబానికి తీరని లోటు అని కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి అన్నారు. గురువారం నాడు రాజేష్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన నాగిరెడ్డి, యం యస్ విద్యా సంస్థల సీ ఈ వో యస్ యస్ రావు తో కలిసి మాట్లాడుతూ, భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సంఘటన కుటుంబానికి తీవ్ర దుఃఖాన్ని మిగిల్చింది.

## ప్రేమ పెళ్లి.. ఐదు నెలలకే భర్త మృతి

కామారెడ్డి, : ఐదేళ్లు ప్రేమించుకున్నారు. కుటుంబ పెద్దలు అంగీకరించకపోయినా పెళ్లి చేసుకున్నారు. ఉపాధి నిమిత్తం ఆ దంపతులు హైదరాబాద్‌కు వెళ్లి సంతోషంగా జీవనం సాగిస్తున్నారు. ఇంతలోనే రోడ్డు ప్రమాదంలో భర్తను కోల్పోవడంతో ఆ కుటుంబంలో తీరని విషాదం నెలకొంది. మెదక్ జిల్లా తూప్రాన్ ఎస్సై శివానందం తెలిపిన వివరాలు.. ముప్కాల్‌కు చెందిన పస్నీర్ వెంకటేశం(24) కేతావత్ అర్చన అలియాస్ పస్నీర్ వేద ఐదు నెలల కిందట ప్రేమ వివాహం చేసుకున్నారు. హైదరాబాద్‌లో పనిచేసుకుంటూ కిరాయి ఇంట్లో ఉంటున్నారు. ఈ నెల 15న వెంకటేష్ తన ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వెళ్లాడు. 16న తిరిగి వెళ్తుండగా తూప్రాన్ పురపాలక పరిధి కరీంకూడా చౌరస్తాలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. గాయపడిన వెంకటేష్‌ను స్థానికులు తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం కొంపల్లిలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

## బస్సులో బిహారీల హంగామా..

ఎల్లారెడ్డి, : కామారెడ్డి నుంచి నిజామాబాద్‌కు ప్రయాణికులతో వస్తున్న ఎక్స్‌ప్రెస్ బస్సులో బిహార్‌కు చెందిన ఎనిమిది మంది డ్రైవర్‌ను బెదిరించడంతో అందులోని ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. డిచ్‌పల్లి సీఐ వినోద్, ఎస్సై షరీఫ్, డ్రైవర్ షేక్‌వహీద్‌ల కథనం ప్రకారం.. హైదరాబాద్ నుంచి నిజామాబాద్‌కు ఎక్స్‌ప్రెస్ బస్సు 67 మందితో బయలుదేరింది. కామారెడ్డి బస్టాండ్‌లో ఆగింది. సీట్లు లేవని డ్రైవర్ చెప్పినా.. బిహార్‌కు చెందిన ఎనిమిది మంది ఆయనను బెదిరించి బస్సు ఎక్కారు. దగ్గి అటవీ ప్రాంతానికి చేరుకోగానే అందులోని ఇద్దరు బస్సు ఆపాలని, లేదంటే తమ వద్ద ఉన్న ఇనుప వస్తువులతో అద్దాలు పగలగొడతామని బెదిరించారు. దీంతో బస్సులోని ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ఇందల్‌వాయి అటవీ ప్రాంతానికి రాగానే మూత్రవిసర్జన కోసం బస్సు ఆపాలని డ్రైవర్‌ను రెండోసారి బెదిరించి ఆపారు. రాత్రి సమయం అందులోనూ అటవీ ప్రాంతం కావడంతో బస్సులోని మహిళలు మరింత ఆందోళనకు గురయ్యారు.

## లింక్‌లు ఓపెన్ చేస్తే.. రూ.6 లక్షలు మాయం!

జుక్కల్, : బీబీపేటకు చెందిన వ్యక్తి వాట్సప్‌లో పంపించిన లింకులు ఓపెన్ చేసి రూ.6 లక్షలకు పైగా పోగొట్టుకున్నాడు. ఎస్సై ప్రభాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. బాధితుడి వాట్సప్‌కు ఈ నెల 9న గుర్తు తెలియనివ్యక్తి నుంచి అమెజాన్ నుంచి వచ్చినట్టుగా ఓ లింక్ వచ్చింది. ఆ లింక్‌లోని టాస్క్‌లను అతడు పూర్తిచేశాడు. ఒక్కో టాస్క్‌కు రూ.50 చొప్పున గుర్తుతెలియని వ్యక్తి నుంచి డబ్బులు వచ్చాయి.

## నీటి సంపులో పడి గృహిణి మృతి.. ఉప్పల్ లో విషాదం

ఉప్పల్, : ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామంతపూర్ కేసీఆర్ నగర్, బాలకృష్ణ కాలనీలో నివాసం ఉంటున్న శ్రీకాకుళం జిల్లాకు చెందిన భారతి (40) అనే గృహిణి నీటి సంపులో పడి గురువారం ఉదయం మృతి చెందింది. నల్ల నీరు వస్తున్న సమయంలో సంపు మూత తెరిచి నల్లా వాల్‌ను బంధించే ప్రయత్నం చేయగా, ప్రమాదవశాత్తు ఆమె సంపులో పడి తలకు బలమైన గాయమైంది. పొరుగువారు గమనించి ఆమె భర్త శ్రీరాములకు సమాచారం అందించారు. భారతిని వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

## పరుపుల పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం

మల్కాజ్‌గిరి, : మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్ కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. వరంగల్- హైదరాబాద్ జాతీయ రహదారిపై కేఫాల్ వద్ద ఉన్న ఓ పరుపుల కంపెనీలో గురువారం ఉదయం మంటలతోపాటు దట్టమైన పొగలు వ్యాపించాయి. భారీగా మంటలు ఎగిసిపడటంతో సమీపంలోని స్థానికులు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులకు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు శ్రమిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## ఆటో కిరాయి విషయంలో ఘర్షణ.. ఒకరికి గాయాలు

రాజేంద్రనగర్, : రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలో ఆటో కిరాయి విషయంలో ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో గుర్తు తెలియని మరో వ్యక్తి ఎయిర్‌గన్‌తో కాల్పులకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సమీర్‌దాస్, పింటూ హట్టి ఇద్దరు మండలంలోని నర్కూడా గ్రామంలో కిరాయికి ఆటోను మాట్లాడుకున్నారు. అయితే వారిద్దరికి కిరాయి విషయంలో గొడవ జరిగింది. ఈ క్రమంలోనే ఆటోలో ఉన్న గుర్తు తెలియని వ్యక్తి..ఎయిర్‌గన్‌తో సమీర్‌దాస్‌పై కాల్పులు జరిపాడు. ఇది గమనించిన స్థానికులు గాయపడిన సమీర్‌దాస్‌ను ఆసుపత్రికి తరలించారు. సమీర్ దాస్ అల్లుడు పింటూ హట్టి ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## విధి నిర్వహణలో ఉన్న అధికారులపై దాడి చేస్తే కఠిన చర్యలు

నాంపల్లి, : విధి నిర్వహణలో ఉన్న అధికారులపై దాడులు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు, ఆర్టీసీ సిబ్బంది సహా ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవన్నారు. దాడులకు పాల్పడినవారిపై 221, 132, 121(1) సెక్షన్ల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. వారిపై హిస్టరీ షీట్స్ కూడా తెరుస్తామన్నారు. ఒకసారి కేసు నమోదైతే భవిష్యత్ అంధకారమయ్యే ప్రమాదం ఉందని.. పాస్‌పోర్టు జారీ, ప్రభుత్వ ఉద్యోగానికి ఇబ్బందులు వస్తాయన్నారు. క్షణికావేశంలో ఏ చిన్నతప్పు చేసినా జీవితాంతం కుమిలిపోవాల్సి వస్తుందని సీపీ హెచ్చరించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎంసహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి



కుత్బుల్లాపూర్, : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి డివిజన్లు, నిజాంపేట్ కార్పొరేషన్, కొంపల్లి - దుండిగల్ మున్సిపాలిటీలకు చెందిన సుమారు 35 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి కింద సుమారు 11.50 లక్షల రూపాయల విలువైన చెక్కులు మంజూరయ్యాయి. ఈ చెక్కులను చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధ్యక్షులు, నాయకుల సమక్షంలో లబ్ధిదారులకు అందజేశారు.

# సీఎన్‌జి కష్టాలు




## క్యూ లైన్‌లలో గంటల తరబడి నిరీక్షణ

- గంటలకు క్యూలైన్లతో కాలం వృధా - తక్కువ సిఎన్ జి పంపు స్టేషన్లు
- కేంద్ర ప్రభుత్వ వైఫల్యంతో వాహనాదారుల ఇక్కట్లు
- హైదరాబాద్ లో సిఎన్ జి వాహనాలు లక్షలలో.. పంప్ స్టేషన్లు పదులలో



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో సీఎన్ జి- సంపీడన సహజ వాయువు (కంప్రెస్సెడ్ నేచురల్ గ్యాస్) వాహనాల సంఖ్య రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్నా, అందుకు తగిన సిఎన్ జి స్టేషనులను, సదుపాయాలు ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా నగరాల్లో, జాతీయ రహదారులపై ఉన్న ఎంపిక చేసిన కొద్ది సీఎన్జీ స్టేషన్ల వద్ద ప్రతిరోజూ 3 నుండి 4 గంటల వరకు క్యూలైన్‌లో నిలబడి ఇంధనం నింపుకోవడం తప్పని పరిస్థితిగా మారిపోయింది.

### సరిపడా సీఎన్ జి పంపులు లేక ఇబ్బందులు..

గత కొన్నేళ్లుగా పర్యావరణ హిత వాహనాలపై ప్రజల్లో ఆసక్తి పెరగడంతో, సీఎన్జీ వాహనాలు లక్షల్లోకి చేరాయి. అయితే సీఎన్జీ స్టేషన్ల సంఖ్య మాత్రం పెట్రోల్ బంకుల సంఖ్యలో పోలిస్తే చాలా చాలా తక్కువ. ఉదాహరణకు పెట్రోల్, డీజిల్ పంపులు వందల్లో ఉంటే, సీఎన్జీ స్టేషన్లు మాత్రం చేతివేళ్లపై లెక్కించేంత తక్కువ మాత్రమే ఉన్నాయి. ఈ అసమానతే ఈరోజు కనిపిస్తున్న క్యూలైన్ సమస్యలకు ప్రధాన కారణం. అయిన దీనిపై ఇంధన శాఖ కేంద్ర ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోకపోవడం ప్రజలకు శాపంగా మారింది.

### ఎల్పీజీ ఔట్లెట్ల వద్ద సీఎన్జీ స్టేషన్లకు అనుమతి ఇవ్వాలని డిమాండ్..

వాహనదారులు, ట్రాన్స్‌పోర్ట్ యూనియన్లు, గ్యాస్ వాహన డ్రైవర్లు ప్రభుత్వానికి పలు మార్లు విజ్ఞప్తులు చేశారు.
ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ స్థలాల్లో,ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్-బీపీసీఎల్-హెచ్. పిసీఎల్ కంపెనీలు కలిగిన ప్రస్తుత పెట్రోల్ పంపుల్లో తప్పనిసరిగా సీఎన్జీ స్టేషన్లను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు చాలా కాలంగా పెండింగ్‌లోనే ఉన్నాయి. దీంతో ప్రజల సమస్యలు మరింత పెరిగిపోయాయి.

### ప్రతిరోజూ 'సమయం' నష్టం - 'సంపాదన' లో బారం..

- చిన్న సంపాదన చేసుకునే ఆటో డ్రైవర్లు, టాక్సీ డ్రైవర్లు, లోడింగ్ వాహనదారులకు పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది.
- కేవలం సీఎన్జీ కోసం గంటల తరబడి క్యూ లో నిలబడి వేచి చూడటం
- ఆ సమయంలో రూట్‌లు నడపలేకపోవడం
- రోజూవారీ ఆదాయం తగ్గిపోవడం. వీటన్నింటి వల్ల కుటుంబ పోషణపై కూడా తీవ్ర ప్రభావం పడుతోంది.

కొంతమంది డ్రైవర్లు అయితే "సీఎన్జీ కోసం గడిపే మూడు గంటలు అంటే మూడు, నాలుగు గంటల ఆర్జన పోయినట్లే" అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### కేంద్ర ప్రభుత్వ వైఫల్యం - ప్రజలకు శాపం..

సహజ వాయువు సరఫరా, పంపిణీ అనేది ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వచ్చే వ్యవహారం. ఇంధన ధరల నియంత్రణ, సీఎన్జీ లభ్యత, కొత్త స్టేషన్ల అనుమతులు వంటి విషయాల్లో కేంద్రం చూపుతున్న తీవ్ర నిర్లక్ష్యం వల్లే ఈరోజు ప్రజలు ఇన్ని కష్టాలు పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. "కేంద్రం సమగ్ర ప్రణాళికతో పెరుగుతున్న డిమాండ్‌కి సరిపడా స్టేషన్లు ఏర్పాటు చేసి ఉంటే, ఈ సమస్య వచ్చేదే కాదు" అని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

### ప్రభుత్వాల మధ్య సమన్వయం లేకపోవడం కూడా ప్రధాన కారణం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపినా, కేంద్రం తగిన స్పందన చూపకపోవడం, కేంద్రం కొన్ని విధానాలను ముందుకు తీసుకురావాలన్నా రాష్ట్రంలో భూముల కేటాయింపులో ఆలస్యం కావడం, ఇవన్నీ కలిసి సమస్యను మరింత తీవ్రం చేశాయి.

### ప్రజలు కోరుకుంటున్న పరిష్కార మార్గాలు..

- ప్రతి పెట్రోల్ బంకులో సీఎన్జీ ఏర్పాటుకు తక్షణ అనుమతులు ఇవ్వాలి
- ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ స్థలాల్లో 'కాంబైన్డ్ గ్యాస్ స్టేషన్లు' ఏర్పాటు చేయాలి
- హైవేలు- రింగ్ రోడ్‌లపై కొత్త సీఎన్జీ స్టేషన్లను పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేయాలి
- లాజిస్టిక్స్ వాహనాలకు ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేయాలి
- డిమాండ్- సప్లై గ్యాప్ తగ్గించేందుకు నికర గ్యాస్ లభ్యత పెంచాలి

### ఎదురుచూస్తున్న ప్రజల ఆశలు..

సీఎన్జీ వాహనాల పెరుగుదల మంచి విషయం. ఇది పర్యావరణానికి అనుకూలం,ఆర్థికంగా కూడా లాభదాయకమే. కానీ సరిపడా స్టేషన్లు లేకపోతే ఈ ప్రయోజనం ప్రజలకు శాపంగా మారుతుంది. ప్రజలు, డ్రైవర్లు ఒకే మాట చెబుతున్నారు. "గ్యాస్ కోసం లైన్‌లో నిలబడి గ్యాస్ అయిపోయేంత వరకు ఆగాల్సిన రోజులు రాకూడదు."

# పైకి చాక్లెట్ బేరం..

## లోపల చీకటి యాపారం

- అక్రమంగా గంజాయి చాక్లేట్స్



**జిన్నారం (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం ఆందోళన కలిగిస్తోంది. పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమ రవాణా అవుతున్న గంజాయిని చాక్లెట్లు, బిస్కెట్ల రూపంలో విక్రయిస్తున్నారు. తాజాగా సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం బొల్లారం పట్టణం లో అక్రమంగా గంజాయి చాక్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇది యువత, పాఠశాల విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తోంది. బొల్లారం లక్ష్మినగర్ లో ఒరిస్సా కు చెందిన అజయ్ కుమార్ దాస్ తండ్రి ఆనంద్ కుమార్ దాస్, వయస్సు 50 గత 20 సంవత్సరాలనుండి బొల్లారం లో నివాసం ఉంటూ పాన్ షాప్ నడుపుతూ గత కొంత కాలంగా ఒరిస్సా నుండి అక్రమంగా గంజాయి చాక్లేట్స్ తెచ్చి ఒరిస్సా కు ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తుల కు అమ్ముతున్న డనే సమాచారం మేరకు అతడి పాన్ షాప్ పై చెకింగ్ నిర్వహించ గా సుమారు 238 గంజాయి చాక్లెట్స్, 1270/- లభించినవి అట్టి వాటిని క్లూస్ టీం సహాయం తో సీజ్ చేసి నిందితుడిని అదుపులో కి తీసుకొని కేసు నమోదు.

# ఓయ్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం

- విలువలతో కూడిన జర్నలిజం చేస్తూ

## సమాజ పురోగతిలో భాగస్వాములమవుతాం



**ఓయూ(ప్రశ్న న్యూస్)** విలువలతో కూడిన జర్నలిజం చేస్తూ సమాజ పురోగతిలో భాగస్వాములమవుతామని ఓయ్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం స్పష్టంచేశారు. ఈ మేరకు బుధవారం ఓయూ లోని ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఓయూ తార్నాక ప్రింట్ మీడియా విలేకరులు సమావేశమై నూతనంగా ఉస్మానియా యూనివర్సిటీ తార్నాక ప్రెస్ క్లబ్ ను ప్రింట్ మీడియా ప్రతినిధులు ఏర్పరచుకుని కమిటీకి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. క్లబ్ గౌరవాధ్యక్షుడిగా కంచుకట్ల నందీశ్వర్ (వార్త), అధ్యక్షుడిగా రేగుంట వెంకటేశ్ (తెలుగు ప్రభ), ప్రధాన కార్యదర్శిగా అజయ్ కుమార్ సేగూరి (నమస్తే తెలంగాణ), ఉపాధ్యక్షులుగా వంగ సతీష్ రెడ్డి (దిశ), కె. సుధాకర్ (సాక్షి), కార్యనిర్వాహక కార్యదర్శిగా తులసీరామ్ (ఆంధ్రజ్యోతి), కోశాధికారిగా మాధవేని శ్రీనివాస్ (వాయిస్ టుడే), సలహాదారుగా ముదుసు కృష్ణమూర్తి (ఈనాడు), సభ్యులుగా రాజశేఖర్ (మన తెలంగాణ), తలారి శ్రీనివాస్ (నవ తెలంగాణ), ఎన్. వెంకటరమణ, క్రాంతి (ఆంధ్రప్రభ), శ్రవణ్ (ఆదాబ్ హైదరాబాద్), నరేష్ రెడ్డి (ఈనాడు)లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రింట్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడతామనీ చెప్పారు.

## ఇంటర్నేషనల్ ఫిలిమ్ ఫెస్టివెల్‌లో బాలకృష్ణకు అరుదైన గౌరవం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గోవా వేదికగా జరుగుతున్న 56వ ఇంటర్నేషనల్ ఫిలిమ్ ఫెస్టివెల్ ఆఫ్ ఇండియా వేడుకలో ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణను సత్కరించారు. నటుడిగా 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బాలకృష్ణకు ఈ అరుదైన గౌరవం లభించింది. గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు, కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి మురుగన్, గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ఆయనను శాలువాతో కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. గురువారం వైభవంగా ప్రారంభమైన ఇంటర్నేషనల్ ఫిలిమ్ ఫెస్టివెల్ ఈ నెల 28వ తేదీ వరకు కొనసాగనుంది. ప్రారంభ వేడుకకు నటుడు అనుపమ్ ఖేర్ తదితరులు హాజరయ్యారు. ముగింపు వేడుకలో సూపర్ స్టార్ రజనీకాంత్‌ను సత్కరించనున్నారు. ఆయన కూడా నటుడిగా 50 ఏళ్లు పూర్తి చేసుకున్నారు.

# మహిళా సంక్షేమం మాటల్లోనే..

# ఓయూలో హాస్టల్ వసతి సౌకర్యాలు శూన్యం

- విద్యార్థినిల భద్రత,వసతి - ప్రభుత్వం పట్టించుకోదా.?
- ఓయూ మహిళా విద్యార్థినుల హాస్టల్ ఇబ్బందులు
- పట్టించుకోని ప్రభుత్వం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)**ంఉస్మానియా విశ్వవిద్యాలయంలో మహిళా విద్యార్థులు హాస్టల్ వసతుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సరిపడా గదులు లేక అధికార హాస్టళ్లలో చోటు దొరకక, చాలామంది ప్రైవేట్ హాస్టళ్లను ఆశ్రయించాల్సి వస్తోంది. భారీ రెంట్లు, భద్రతా సమస్యలు, అనుకూలమైన వాతావరణం లేక ఇబ్బందులు మరింత పెరిగాయి. మహిళల సంక్షేమం మాటల్లో మాత్రమేనని, ప్రాక్టికల్‌గా మాత్రం సౌకర్యాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళలకు భద్రత, విద్య, వసతి అందిస్తాం అని చెప్పిన ప్రభుత్వం%ొ% కనీస హాస్టల్ సౌకర్యం కూడా అందించలేకపోతే ఎలా.?" అని ప్రశ్నిస్తున్నారు. ఓయూలో విద్య, వసతి, ఇతర ప్రాథమిక అవసరాల్లో అడుగడుగునా సమస్యలు ఎదురవుతుండగా, అధికారులుప్రభుత్వం మాత్రం పట్టించుకోని తీరు విద్యార్థుల్లో ఆగ్రహం రేపుతోంది. కొత్త హాస్టళ్ల నిర్మాణం, పాత భవనాల మరమ్మతులు, భద్రత-పర్యవేక్షణ వ్యవస్థల బలోపేతం వంటి ముఖ్య అంశాలు ఏవీ కదలికలో లేవన్నది విద్యార్థుల గోడు.
"ఇకైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని, మహిళా విద్యార్థుల సమస్యలను గుర్తించి,తక్షణ చర్యలు తీసుకోవాలి" అని పలువురు విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

# ఈ నెల 24 నుంచి రైతన్నా, మీకోసం




- 10 వేలమందితో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం చంద్రబాబు
- వ్యవసాయంలో పంచ సూత్రాలపై ఏడు రోజులపాటు కార్యక్రమాలు
- అగ్రిటెక్‌పై రైతుల్లో చైతన్యం తీసుకువద్దామని పిలుపు
- వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** వ్యవసాయ రంగంలో సమూల మార్పుల ద్వారా సాగును లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోంది. ఇందులో భాగంగా పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలపై దృష్టి సారించింది. ఈ క్రమంలో ఈ నెల 24 నుంచి కార్యక్రమాలు చేపట్టనుంది. 24వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతి రైతు ఇంటికి వెళ్లనున్నారు. డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్‌షాపులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలు, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొననున్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో పాటు రైతు సేవా కేంద్రాల సిబ్బందితో సహా 10 వేల మందితో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నదాతల సంక్షేమం కోసం, సాగు విధానంలో తీసుకురావాల్సిన మార్పులపై ముఖ్యమంత్రి ప్రకటించిన పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించే అంశంపై టెలీకాన్ఫరెన్స్‌లో ఆయా శాఖలకు దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి 'మీకోసం రైతన్నా' పేరుతో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ఈ కార్యక్రమంలో కీలక భూమిక పోషించనున్నారు.
ఈ సందర్భంగా టెలీకాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ "గత 7 నెలలుగా రైతులను, వ్యవసాయాన్ని ముందుకు తీసుకువెళ్తున్నాం. ఇప్పటికే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కింద దాదాపు 46.50 లక్షల మందికి పైగా రైతులకు రెండు విడతలుగా రూ.14 వేలు జమ చేశాం. రెండు విడతల్లో కలిపి రూ.6,310 కోట్లు రైతులకు చెల్లించాం. బిందు సేద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పొలం పిలుస్తోంది కార్యక్రమం కూడా చేపట్టాం. ఇలాంటి వాటితో పాటు వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా అన్నదాతలకు మరింత మేలు చేకూర్చేలా పంచ సూత్రాలను ప్రకటించాం. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్ధతు అనే అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని చేపట్టాం. ఈ పంచసూత్రాలను ప్రతి రైతుకే కాకుండా రైతు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలి. రైతులతో పాటు పాడి రైతులు, పౌల్ట్రీ, గొర్రెల పెంపకం దారులు, ఆక్వా, ఉద్యాన, సెరీ కల్చర్ రైతులకూ అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమాన్ని రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది ముందుండి చేపట్టాలి. దీంతో పాటు వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించాలి. ప్రతి రైతు సేవా కేంద్రాల్లో యాక్షన్ ప్లాన్ చేయాలి" అని పేర్కొన్నారు.

### ప్రకృతి సేద్యం: అగ్రిటెక్ విధానాలతో కలిగే లాభాలు వివరించాలి

రైతులకు వ్యవసాయం గిట్టుబాటు అయ్యేలా ఆధునిక పద్ధతుల ద్వారా పంటలకు మరింత విలువ జోడించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని అన్నారు. శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతుకు గిట్టుబాటు అవుతుందని, ప్రకృతి సేద్యాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. దీని వల్ల భూసార రక్షణతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే ఆయా ఉత్పత్తులకు సర్టిఫికేషన్‌తో పాటు ట్రేసబిలిటీ చేస్తున్నామని, రైతు బజార్లలోనూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మరింత ప్రోత్సహించాలని అన్నారు. కడపలో ప్రకృతి సాగును కూడా పరిశీలించానని, ఆ సాగు రైతులు చాలా సంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ ఎరువుల దుకాణాల కంటే గ్రోమోర్ కేంద్రాల్లోని ఎరువుల ధర తక్కువగా ఉందని అన్నారు. "రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తే ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. రైతుల ఏ పంటలు సాగు చేశారు, వారికి ఎటువంటి సాయం కావాలనేది నేరుగా తెలుసుకోవాలి. సాగులో పురుగుమందుల వినియోగం వల్ల జరిగే నష్టాలను రైతులకు స్పష్టంగా అర్థమయ్యేలా వివరించాలి. దీంతో పాటు తక్కువ వినియోగం వల్ల కలిగే లాభాలను, సేంద్రీయ సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్ ఏ స్థాయిలో ఉందనేది వివరించాలి. పూర్తి వాటర్ మేనేజ్మెంట్ ద్వారా రిజర్వాయర్లను నింపగలిగాం. అలాగే సమర్థ నీటి నిర్వహణ, భూసార పరీక్షలు, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం ఇస్తున్న మద్దతు వంటి విషయాలను రైతులకు చెప్పాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588